Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9695824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 179, పేజీలు - 08
సోమవారం, సెప్టెంబర్ 25, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# హైదరాబాద్‌లో నిఘా టాప్

## - దేశంలోనే ద్వితీయ స్థానం



- సర్వేలైన్స్ జాబితాలో హైదరాబాద్‌కు 41వ స్థానం
- లండన్, న్యూయార్క్ కంటే నగరమే ముందు
- సగటున 1.6 చ. కి.మీ.లో 321 కెమెరాలతో నిఘా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విశ్వనగరం హైదరాబాద్ చాలా భద్రమట. దేశంలోనే అత్యంత నిఘా ఉన్న నగరాల్లో మన భాగ్యనగర్ రెండో స్థానంలో నిలిచింది. విశ్వవ్యాప్తంగా తొలి 50 నగరాల జాబితాలో హైదరాబాద్ 41వ స్థానంలో నిలిచింది. అత్యుత్తమ సర్వేలైన్స్ వ్యవస్థను కలిగిన తొలి 20 జాబితాలో చైనాలోని పలు నగరాలు నిలవగా ఉత్తమ 50 నగరాల్లో భారత్ నుంచి ఢిల్లీ 22, హైదరాబాద్ 41వ స్థానంలో ఉన్నాయి.

### వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ సంస్థ సర్వే

అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన పర్యవేక్షణ వ్యవస్థను కలిగిన నగరాల జాబితాను ప్రముఖ అధ్యయన సంస్థ వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ రూపొందించింది.
తాజా జాబితాను ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేసింది. జనాభా, సీసీ కెమెరాలు, నగర విస్తీర్ణం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన ఈ జాబితాలో హైదరాబాద్‌కు ఉత్తమ స్థానం దక్కింది.

### ఎలా సాధ్యమైంది.?

అధ్యయన సంస్థ నివేదిక ప్రకారం హైదరాబాద్‌లో ప్రతీ వెయ్యి మంది నివాసితులకు 36.52 కెమెరాలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఈ జాబితాలో మొదటి స్థానంలో 117 సీసీ కెమెరాలతో చైనా దేశంలోని తైయావున్ నగరం ఉంది. ఇండియాలోని ఇండోర్ 64.4 కెమెరాలతో నాలుగవ స్థానంలో నిలిచింది. అంతేకాకుండా 33.73 కెమెరాలతో రాజధాని ఢిల్లీ 16వ స్థానంలో ఉంది. టాప్ 20 నగరాల్లో ఇండియా నుంచి మూడు నగరాలు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.



### కంట్రోల్ ఇన్ కమాండ్

విశ్వనగరంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత నిఘా మరింత పటిష్టమైంది. నగరంలోని 10 లక్షల కెమెరాలు కమాండ్ కంట్రోల్‌తో అనుసంధానం చేశారు. నగరంలో అదనంగా 5.80 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మొత్తం 10 లక్షల కెమెరాలను కంట్రోల్‌లోకి చేశారు. దీంతో అడుగడుగూ సీసీ కెమెరాలో నిఘాలోకి వెళ్లింది.

# 2024లో బీజేపీకి సర్‌ప్రైజ్

- కర్ణాటక ఎన్నికల్లో పాఠాలు నేర్చుకున్నాం
- తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో మాదే గెలుపు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) త్వరలో జరగబోయే తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌ల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందని రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేకాదు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఆశ్చర్యానికి గురిచేసే ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ ఎంపీ జోస్యం చెప్పారు. ఢిల్లీలో అసోంకు చెందిన ఓ మీడియా నెట్ వర్క్ నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణల్లో తాము గెలవబోతున్నామని, రాజస్థాన్‌లో పోటా పోటీ ఉండేలా కనిపిస్తోందన్నారు. కర్ణాటక శాసనసభ ఎన్నికల నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని చెప్పారు. ప్రతిపక్షాల వాదనలు వినబడనీయకుండా కేంద్రం తప్పుదోవ పట్టిస్తోందని రాహుల్ విమర్శించారు. కర్ణాటకలో తాము చెప్పాలనుకున్నది కచ్చితంగా ప్రజలకు చేరేలా చెప్పామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు కలిసికట్టుగా పని చేస్తున్నాయని, 2024లో విపక్షాల కూటమి బీజేపీని ఆశ్చర్యానికి గురి చేస్తుందని రాహుల్ తెలిపారు. వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనే సరికొత్త డ్రామాకి బీజేపీ తెరతీసిందని ఆరోపించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీ తరచూ ఇలాంటివి జిమ్మిక్కులు చేస్తుందని ధ్వజమెత్తారు. దేశ 6లో

# అదంతా తూచ్..

- రాజయ్య బిగ్ బాంబ్
- కడియంతో కలిసిపోలేదంటూ బిగ్ ట్విస్ట్
- బీ ఫాం పక్కా తనదే అంటూ బాంబ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారుతున్నాయి. అందులో స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయం మాత్రం కొంచెం అయోమయంగానే ఉంది. రెండు రోజుల క్రితమే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగి టికెట్ల పంచాయితీకి తెగ్గొట్టారంటూ వార్తలు వచ్చారు. అందుకు తగ్గట్టుగానే 6లో

# అప్పుడే అయిపోలేదు.. ఇంకా మిగిలే ఉంది

- స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మరో సంచలనం
- మరో 11 రోజులు రిమాండ్‌ను పొడిగించిన కోర్టు
- అక్టోబర్ 5 వరకు జైల్‌లో చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రెండు రోజుల పాటు సాగిన సీఐడీ విచారణ ముగిసింది. విచారణ అనంతరం చంద్రబాబును వర్చువల్‌గా విజయవాడ ఏసీబీ కోర్టు జడ్జి ఎదుట హాజరు పరిచారు. ఈ క్రమంలో చంద్రబాబును మరికొన్ని రోజులు కస్టడీకి అనుమతించాలంటూ సీఐడీ అధికారులు మెమో దాఖలు చేశారు. కాగా చంద్రబాబును కొన్ని ప్రశ్నలు అడిగిన న్యాయమూర్తి రిమాండ్‌ను మరో 11 రోజులు అంటే అక్టోబర్ 5వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ తీర్పునిచ్చారు. ఇప్పుడే అంతా అయిపోయిందని భావించాల్సిన అవసరం లేదని చంద్రబాబుతో న్యాయమూర్తి అన్నారు. మీరు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారని చంద్రబాబుతో చెప్పిన న్యాయమూర్తి ఈ కేసులో విచారణ ప్రక్రియ ఇంకా ఉందన్నారు. స్కిల్ స్కాం కేసుకు సంబంధించి ప్రాథమిక సాక్ష్యాలను సీఐడీ కోర్టుకు సమర్పించిందని తెలిపారు.
విచారణ సమయంలో అధికారులు మిమ్మల్ని ఏమైనా ఇబ్బంది పెట్టారా అని చంద్రబాబును ఏసీబీ 6లో

## కాంగ్రెస్ నుంచి బీసీలకు

# 34 సీట్లు ఇవ్వాల్సిందే

## - మధుయాష్కీ గౌడ్ డిమాండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మార్పు రావాలంటే బడుగు బలహీన వర్గాలకు 34 సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గాంధీ భవన్ లో బీసీ నేతలు సమావేశమయ్యారు. పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, సురేష్ షెట్కర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్, వెంకటస్వామి పాల్గొన్నారు. బీసీలకు సీట్లు కేటాయింపు అంశంపై ఏఐసీసీ పెద్దలను కలవాలని బీసీ 6లో

## 11 రాష్ట్రాల్లో 9 వందేభారత్‌లు

# ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని
- తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు వందేభారత్ రైళ్లు
- కొత్తగా కాచిగూడ-బెంగళూరు, చెన్నై-విజయవాడ రైలు
- దేశవ్యాప్తంగా అందుబాటులోకి 34 వందేభారత్ రైళ్లు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ సెమీ-హైస్పీడ్ రైళ్లను దేశవ్యాప్తంగా పట్టాలెక్కిస్తోంది. ప్రస్తుతం దేశంలో 25 వందేభారత్ రైళ్లు నడుస్తుండగా తాజాగా, మరో 9 రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ఈ రైళ్లను ఆదివారం ప్రారంభించారు. మొత్తం 11 రాష్ట్రాలను ఈ రైళ్లు అనుసందించనున్నాయి. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లేవి ఉండటం విశేషం. కాచిగూడ- యశ్వంత్‌పూర్, విజయవాడ-చెన్నై మధ్య ఈ రైళ్లు సేవలందించనున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ్ బెంగాల్, బిహార్, ఝార?ండ్, గుజరాత్‌లలోని నగరాల మధ్య ఈ రైళ్లు ప్రయాణించనున్నాయి. చెన్నై-తిరునల్వేలి మధ్య ప్రతి రోజూ ఉదయం 6.00 గంటలకు బయలుదేరుతుంది. మధ్యాహ్నం 1. 50 గంటలకు చేరుకుని మళ్లీ అక్కడ నుంచి 2.50 గంటలకు తిరుగు ప్రయాణమవుతుంది. తిరిగి చెన్నై నగరానికి రాత్రి 10.40 గంటలకు చేరుతుంది.
పట్నా-హౌర వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం 8.00 గంటలకు హౌరాలో బయలుదేరి మధ్యాహ్నం 2.35 గంటలకు హౌరాకు చేరుకుంటుంది. అక్కడ నుంచి తిరిగి 3.50 గంటలకు హౌరా నుంచి తిరుగు ప్రయాణమై రాత్రి 6లో

# యూత్ పైనే అన్ని పార్టీల ఫోకస్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు యుద్ధ ప్రాతిపదికన వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అధికార బి ఆర్ ఎస్ మూడోసారి అధికారంలోకి రావాలని వ్యూహాలు రచిస్తూ ఉంటే, ఈసారి బీఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని కాంగ్రెస్, బిజెపిలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఇక ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న క్రమంలో మెజారిటీ ఓటు బ్యాంకుని తమ ఖాతాలో వేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు కసరత్తులు ముమ్మరం చేశాయి. ముఖ్యంగా పార్టీలన్నీ తమ ఫోకస్ ను యువత పైన పెట్టిన పరిస్థితి ప్రస్తుతం తెలంగాణలో కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా గతం కంటే ఎక్కువగా యువఓటర్లు నమోదుకావడంతో వారు ఏ పార్టీకి మద్దతు ఇస్తారు అనేది అన్ని రాజకీయవర్గాల్లోనూ ఆసక్తికర చర్చకు కారణంగా మారింది.యూత్ పైనే అన్ని రాజకీయ పార్టీలు ప్రస్తుతం ఫోకస్ పెట్టిన పరిస్థితి ఉంది. ఇటీవల ఈసీ ప్రకటించిన డ్రాఫ్ట్ ఓటర్ల లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 3,06, 42,333 మంది ఓటర్లు ఉండగా 18 ఏళ్ల నుండి 19 సంవత్సరాల మధ్య వయసు వారు 7లక్షల మంది దాకా ఉన్నారు. 19 ఏళ్ల నుండి 35 ఏళ్ల వయసు వారు 75 లక్షల మంది ఉన్నారు. ఇక ఫైనల్ ఓటర్ల జాబితాలో యువ ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం ఓటర్లలో 30 శాతం మంది యువత ఉండడంతో ప్రధాన పార్టీలన్నీ ఫోకస్ యువత పైన పెట్టినట్టుగా తెలుస్తుంది. యువతకు మద్దతుగా ఉద్యోగాల కోసం, నిరుద్యోగ సమస్యపై పోరాటం చేస్తూ ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తూ బిజెపి, జాబ్స్ విషయంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి కాంగ్రెస్ పార్టీ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక యువతను తమ వైపు తిప్పుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీలు బి ఆర్ ఎస్ కు పెద్ద తలనొప్పిగా మారాయి. అయితే యువ ఓటర్లను టార్గెట్ చేస్తూ అన్ని పార్టీలు వ్యూహాలలో రచిస్తున్న వేళ వచ్చే ఎన్నికలలో యువత ఎవరికి పట్టం కడుతుంది అన్నది ఆసక్తికరంగా మారింది.

# వచ్చేవారం నుంచి యువగళం కొనసాగింపు

- టెలీకాన్ఫరెన్స్‌లో నారా లోకేశ్ స్పష్టత
- ఎక్కడ పాదయాత్ర ఆపారో అక్కడి నుంచే ప్రారంభం



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు తదనంతర పరిణామాలపై నారా లోకేష్ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈక్రమంలోనే చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మద్దతుగా నిలుస్తున్న వివిధ వర్గాలు, పార్టీల నేతలకు నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబుపై అవినీతి మరక వేయలేకపోయారని టీడీపీ నేతలు అభిప్రాయ పడ్డారు. ప్రజలు, పార్టీ నేతలు చేపట్టిన నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం పోలీసులతో అణిచివేయడం, కేసులు పెట్టడాన్ని ఖండించారు. అలాగే ఈ టెలీకాన్ఫరెన్స్ లో లోకేష్ యువగళం పున: ప్రారంభంపై కూడా చర్చించారు. వచ్చే వారం నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభించాలని నారా లోకేష్ 6లో

# 9 ఏళ్లుగా యువతకు అన్యాయం

## - నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ చెలగాటం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌పై రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి మరో సారి ఫైర్ అయ్యారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను హైకోర్టు రద్దు చేయడంతో కేసీఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కనీసం పోటీ పరీక్షలను సైతం సరిగ్గా, పకడ్బందీగా నిర్వహించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శలు ఎక్కుపెట్టారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో టీఎస్‌పీఎస్సీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణలో 9 ఏళు ్లగా నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. లక్షలాది మంది అభ్యర్థులు అప్పులు చేసి కోచింగ్ తీసుకున్నారని మొదటి సారి గ్రూప్-1 పరీక్ష పేపర్ లీక్ అయ్యి, అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. తాజా హైకోర్టు గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రెండో సారి రద్దు చేయడంతో నిరుద్యోగులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని 6లో

# అధికార పార్టీ కీలక నాయకుల కబ్జాలో పేదల భూమి : యెర్రా కామేష్

**- 2000 గజాల క్రీడా ప్రాంగణం స్థలం కబ్జా - కూల్చివేతలు సరే పాత్రధారులు, సూత్రధారులపై చర్యలేవి**



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** పాత కొత్తగూడెంలో పేదలకు ఇచ్చేందుకోసం ప్రతిపాదించిన స్థలంలో రాత్రికిరాత్రి అధికార పార్టీ మున్సిపల్ పాలకపక్షంలోని కీలక వ్యక్తి కబ్జాకి పాల్పడ్డాడని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి పాత కొత్తగూడెంలోని పేదల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలో, మున్సిపాలిటీలో కీలక పదవిలో ఉన్న వ్యక్తి, క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన 2వేల గజాల స్థలాన్ని ఆక్రమించారని ఆరోపించారు. ఈ విషయాన్ని గుర్తించిన రెవెన్యూ అధికారులు హుటాహుటిన ఇక్కడకు చేరుకొని కబ్జా చేసిన స్థలాన్ని రాత్రికిరాత్రే వెలిసిన కాంపౌండ్ ను తొలగించారని తెలిపారు. తూతూ మంత్రంగా కూల్చివేతలు చేస్తే సరిపోదని సదరు వ్యక్తులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. క్రీడా స్థలం పేరుతో ప్రభుత్వ స్థలాన్ని సొంతంగా ఆక్రమించుకోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మరికొద్ది నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొత్తగూడెంలోని తహసీల్దారులను వివిధ ప్రాంతాలకు బదిలీ చేశారని, వీరి స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దారులకు కొత్తగూడెం నైసర్గిక స్వరూపం తెలియదని, దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ స్థలాలను తమదిగా చెప్పుకుంటూ దరఖాస్తులు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సి ఉందని, కొందరు రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది అక్రమ సంపాదనకు అలవాటు పడి దొడ్డిదారిలో ప్రభుత్వ స్థలాలను అధికార పార్టీ నాయకులకు లోపాయకారికంగా ఇచ్చేసేందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం నడిబొడ్డులో రైతు బజార్ స్థలాన్ని సైతం ఈ విధంగానే ఆక్రమించేందుకు పాల్పడిన వ్యక్తులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. కొత్తగూడెంలో అధికార పార్టీ నాయకుల భూదోపిడికి, కబ్జాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లేని పక్షంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు, జిల్లా సహాయ కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్, అసెంబ్లీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగుల రవికుమార్, అల్లకొండ శరత్, విన్నూ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ధర పలికిన పి అండ్ టి కాలనీ గణేష్ లడ్డు





ఉప్పల్ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు పూజల అనంతరం గంగా వడికి చేరేందుకు బయలు దేరుచున్నారు. ఈ నేపద్యంలో మేడిపల్లి పరిధిలోని ఉప్పల్ డిపో ప్రక్కన ఉన్న పి ఆండ్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఏడు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించిన గణేష్ పూజలు పూర్తికాగ నిమ్మజ్జనానికి బయలు దేరారు. ఏంతో శోభాయమానంగా రంగురంగుల విధ్యుత్తు దీప తోరణాలతో అలంకరించిన మండపంలో కొలువైన గణనాథునికి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఇదిలా ఉండగా నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలంలో పాల్గోన్న పి.నర్సింహరెడ్డి రూ.43600 లకు లడ్డును దక్కించుకున్నారు.

## యాదగిరి నగర్‌లో బొజ్జ గణపయ్య అన్నదానం





**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** హైదరాబాద్ ఓల్డ్ సిటీ పరిధిలోని ఫలక్ నుమా రైల్వే స్టేషన్ రోడ్, యాదగిరి నగర్ లో స్థానిక యువత గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి గణేషుడి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.ప్రశాంత్ , కె.రామ్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధులను సందర్శించిన కేఎస్సార్



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1, 2, రాజీవ్ గృహకల్పలోని పలు వినాయక మండపాలలో వివిధ రూపాలలో కొలువై ఉన్న ఆది దేవుడు శ్రీ విఘ్నవినాయకుడిని ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. అభిమానుల పిలుపు మేరకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించి, భక్తులకు అన్న సమారాధన సేవను చేశారు. తమ ప్రియతమ నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి తమ ఆహ్వానం మేరకు వచ్చి అన్నదాన కార్యక్రమంలో సేవను అందించటం ఎంతో సంతోషంగా ఉందని, అందరూ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసి సంతోషం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టల సమస్యలపై నిరంతర పోరాటం

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. ఆదివారం టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ద్వితీయ మహాసభ సురారంలోని బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మేడ్చల్ జిల్లా జర్నలిస్టులలో చైత్యం ఉందని, ఈ జిల్లాలోని కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ బలంగా ఉందన్నారు. జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, వైద్య సదుపాయం, మెరుగైన వేతన సవరణల కోసం ఫెడరేషన్ పోరాడుతుందని, మారుతున్న సమాజంలో జర్నలిస్టులకు వృత్తి పరమైన అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఫెడరేషన్ పని చేస్తుందని, తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై చిత్త శుద్ధి, అంకిత భావంతో నిస్వార్థంగా పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నియోజకవర్గ స్థాయిలో జర్నలిస్టు ఫెడరేషన్ బలమైన ట్రేడ్ యూనియన్‌గా పని చేస్తుందని మామిడి సోమయ్య అన్నారు. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తిలు ప్రసంగించారు. అనంతరం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, జాతీయ కౌన్సిల్ సభ్యులు వై. రామారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులుగా గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షులుగా నవ తెలంగాణ రమేష్, మంజుల, బి.నర్సింగరావు, జ్యోతి వెంకట్, ప్రధాన కార్యదర్శిగా విశాలాంధ్ర శంకర్, సంస్థాగత కార్యదర్శిగా శనార్తి తెలంగాణ శివ, కార్యదర్శులుగా అంజీగౌడ్, రాజేశ్వర్, దీపక్, బాల్ రాజు, మోహన్, కోశాధికారిగా అంగూరు గోవింద రావు(ఆంధ్రప్రభ) ప్రచార కార్యదర్శిగా కొండా సంజీవ్ కుమార్, సలహాదారులుగా జగదీష్ గుప్తా, డప్పు రామస్వామి తదితరులతో పాటు మరో పది మంది కార్యవర్గ సభ్యులను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విగ్రహాలు మన ఆత్మగౌరవానికి ప్రతీక

- రాజ్యాంగం తెలిసి ఉంటే తలరాతలు మారేవి
- అంబేద్కర్ను ఎస్సీలకు పరిమితం చేసి సమాజానికి దూరం చేసిండ్లు
- రేపటి సమాజ మార్పు కోసం పోరాటం సాగిస్తా
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని (ప్రశ్న న్యూస్)** విగ్రహం అంటే ఒక ధైర్యం, విగ్రహం అంటే ఒక సత్యం, విగ్రహం అంటే పోరాటానికి సంకేతం, విగ్రహం అంటే మన ఆత్మగౌరవానికి ప్రతీక అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంబేద్కర్ చెరువులో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, బొక్కలవాగు వంతెనపై ఏర్పాటు చేసిన మాజీ శాసన సభ్యులు స్వర్గీయ గడిపెల్లి రాములు విగ్రహాలను మున్సిపల్ చైర్ ఫర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మహనీయుల చరిత్ర గురించి చర్చించబడలేదని, మన గురించి ఆలోచన చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నియోజకవర్గానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉంటారనే విషయం తెలియకపోవడం బాధాకరమన్నారు. జి రాములు గురించి ఇంకా ఈ ప్రాంత ప్రజలకు తెలియని పరిస్థితులు ఉన్నాయని ఆయన వాపోయారు. గడిపెల్లిరాములు హుజురాబాద్ నందిమేడారం నుంచి శాసన సభ్యులుగా ఉండేవారని, గుల్కోట శ్రీరాములు స్వాతంత్ర్య సమరయోధుడు, మొట్టమొదటి మంథని శాసన సభ్యులుగా ఉండేవారని వారి విగ్రహాలను సైతం మంథనలో ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. కులాలు మతాలతో సంబంధం లేకుండా ఎవరైతే మన గురించి ఆలోచన చేసి తమ జీవితాలు త్యాగం చేశారో అలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ట్యాంక్బండ్పై ఎస్సీలు, బీసీల విగ్రహాలు మాత్రమే ఉన్నాయని, అనేక ఏండ్లు ఈ సమాజం గురించి ఆలోచించిన వారిలో ఎక్కువగా ఎస్సీలు,బీసీలు మాత్రమే ఉన్నారన్నారు. మహనీయుల స్ఫూర్తితోనే ఈనాడు సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారని, తెలంగాణ ఉద్యమ సమయంలో వారి త్యాగాలను స్మరించుకోని రోజులేదన్నారు. మంథని నియోజకవర్గంలో మహనీయుల గురించి చర్చించబడలేదని,మన గురించి చెప్పబలేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తెలియని పరిస్థితులు ఉన్నాయని, రాజ్యాంగం మనకు తెలిసి ఉంటే తమన తలరాతలు ఎన్నడోమారేవన్నారు. అంబేద్కర్ను ఎస్సీలకు మాత్రమే పరిమితం చేసి సమాజానికి దూరంచేసిండ్లని, అంబేద్కర్ ఎస్సీలు, బీసీల గురించి ఆలోచన చేశారని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్నగర్ చెరువులో అంబేద్కర్, గౌతమ బుద్ధుడి విగ్రహ ఏర్పాటుకు యువత ఎంతో కష్టపడ్డారని ఆయన కొనియాడారు. ఎస్సీలు, బీసీలు అంటే ముట్టుకోనివారు కాదని ముట్టుకునేటోళ్లని చూపించాలన్నదే తన ఆకాంక్ష అని అన్నారు. ఈ సమాజానికి ఎస్సీలను బీసీలను గొప్పగా చూపించడమే తన లక్ష్యమన్నారు. రేపటి సమాజ మార్పు కోసం తన పోరాటం కొనసాగుతుందని, సోమవారం నుంచి నియోజవకర్గంలో ప్రజా ఆశీర్వాద యాత్రకు శ్రీకారం చుట్టామని, ప్రజలు ఆశీర్వాదం అందించాలని ఆయన కోరారు. మంథని నియోజకవర్గానికి చీకటి రోజులుపోయి వెలుగులు వచ్చి కొద్ది రోజులే ఉన్నాయని, 2013 తరహాలో ప్రజలు మంచి తీర్పు ఇచ్చి నియోజకవర్గానికి వెలుగులు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

## మృత్యువు ఒడిలో ఓ తల్లి పోరాటం

- బతకాలని తపన కానీ బతికిచ్చేదేవరు.?
- ఒక పక్క కిడ్నీ వ్యాధి.మరో పక్క పేదరికం
- ముగ్గురు చిన్నారులుకు ఒక్క పూట అన్నం పెట్టలేని ధుర్భర పరిస్థితి
- దాతల సహకారం కోసం ఎదురుచూపు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు తూర్పు వీధి గిరిజన కాలనీకి చెందిన పామూరు వెంకటమ్మ అనే నిరుపేద యువతి కిడ్నీ కి సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. ఆమె వయసు 30 సంవత్సరాలు. ఈ సమయంలో ఆమె భర్త ఆమెకు తోడుగా నీడగా ఉండాల్సింది పోయి ఆమెకు కిడ్నీ వ్యాధి జబ్బు వచ్చిందని ఆమె నాకు ఇంకా అవసరం లేదని ఆమెను వదిలిపెట్టి వెళ్ళిపోయాడు. ఆమె ఒక్కటిగా మిగిలిపోయింది. ఆమెకు ముగ్గురు చిన్న పిల్లలు వాళ్ళ ఆలనా పాలనా చూడాల్సిన స్థితి నుండి అన్నం పెట్టాలేని స్థితికి వచ్చింది. ఒక తల్లిగా ఉండి కూడా నేను ఏం చేయలేకపోతున్నాను నా బిడ్డలకి నేను అన్నం పెట్టలేని స్థితిలో ఉందని తల్లడిల్లుతుంది. చూడడానికి శక్తి లేదు ఆహారం పెట్టడానికి ఆమె దగ్గర సరైన సరుకులు లేవు. ఆమె ఒక్కటిగా పోరాటం చేస్తూ జీవనం సాగిస్తూ ఉంది. శివాలయం ఆటో స్టాండు వారు రెడ్ సంస్థ వారికి తెలియజేయడంతో దాత సనిశెట్టి వేంకట శ్రీధర్ జ్ఞాపకార్ధం వారి కుమారుడు సాయి కృష్ణచైతన్య దాతృత్వంతో ఆదివారం ఒక నెలకి సరిపడా పాలసరుకులు అందజేయడం జరిగింది. రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, శ్రీనివాస్ ఆచారి, జమీర్, ఆటో స్టాండ్ సభ్యులు శ్రీను, సలీం, పాల్గొన్నారు. అలాగే మన గూడూరులో దాతలకు కొదవలేదు వారు ఎవరైనా ముందుకు వచ్చి వాళ్లకు ఏమైనా సహాయం చేయాలని కోరుకుంటున్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీరు సరికాదు



జగిత్యాల (ప్రశ్న న్యూస్) అంగన్వాడీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీమున్సిపల్ ఛైర్పర్సన్, బోగ శ్రావణి అన్నారు. జగిత్యాల ఆర్డిఓ కార్యాలయం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు చేపడుతున్న నిరువధిక సమ్మె శిబిరాన్ని ఆదివారంఆమె సందర్శించి మద్దతు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 2 వారాలుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేపడుతుంటే వాలు వేసుకున్న టెంట్ కూడా పీకేశారు వాళ్లను రోడ్డుపై కూర్చో పెట్టిన ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తో వైస్సార్సీపీ పతనం మొదలైంది

- సీనియర్ నాయకుడు వీ.జీ.కే యాదవ్
- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన కార్యక్రమం
- సంఘీభావం గా దీక్ష

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** దేశ రాజకీయాలలో ముఖ్య భూమిక పోషించిన ఆదర్శ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాజకీయ కక్ష తో కుట్ర పూరితం గా జైలుకు పంపడం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది అని సీనియర్ రాజకీయ నాయకులు, శ్రీధర్మ రాజ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వీరుబోయిన గోపాలకృష్ణ యాదవ్(వీజీకే యాదవ్)అన్నారు. గూడూరు పట్టణం లోని వాలాయానందపురం లో ఆదివారం వీజీకే యాదవ్ ఆధ్వర్యంలో చంద్రబాబు రిమాండ్ ను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ చంద్రబాబు కు సంఘీభావం గా దీక్ష చేశారు. ఈ సందర్భంగా వీజీకే యాదవ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఆధారాలు లేకుండా నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా హేయమైన చర్యగా బావిస్తున్నామని అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని 6 క్లస్టర్లు గా విభజించి కేంద్రప్రభుత్వం సహాయం తో ఒక్కో క్లస్టర్ కి 559 కోట్ల 34 లక్షలు లెక్కన 3,350 కోట్ల ఖర్చుపెట్టి నైపుణ్యాబిరుద్ది కేంద్రాలను ఏర్పాటు చేశారు అని అన్నారు.

దేశం లో నంబర్ వన్ కంపెనీ అయిన సిమెన్స్ కంపెనీ వాళ్ళని బ్రతిమిలాడి ఆంధ్రరాష్ట్ర యువత కోసం మన రాష్ట్రంలో ని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో పెద్ద పెద్ద మిషన్స్, రోబోటిక్ టెక్నాలజీ , హార్డ్వేర్ , సాఫ్ట్వేర్ రంగాలకి సంబందించిన కంప్యూటర్లు ఏర్పాటు చేసారని అవి ఇప్పటికి అక్కడే ఉన్నాయి అని వైస్సార్సీపీ కళ్ళు లేని కబోదులు వెళ్తే అవి పనిచేసే శబ్దాలు అయిన వినొచ్చు అని ఎద్దేవా చేశారు. మన యువత భవిష్యత్ కోసం చవుతున్న , చదువుకున్న విద్యార్థులో నైపుణ్యాభిరుద్ది పెంపొందించడం కోసం బాబు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో ఏదైతో సిమెన్స్ కంపెనీ కి డబ్బులు ఇచ్చారు అని చెపుతున్నారో ఆ కంపెనీ మాజీ ఎండీ సుమన్ బోస్ మీడియా ముందుకు వచ్చి మొత్తం చెప్పారు మా దగ్గర ఆడిట్ రిపోర్ట్ కూడా ఉంది అని చెప్పిన కంపెనీ వాళ్ల దగ్గరకు సీ ఐ డీ అధికారులు పోకుండా జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తున్న దానిని బట్టే ఇది కక్ష పూరితంగా చేయించారని తెలుస్తోందన్నారు. నాడు ఎన్ డీ ఏ భాగస్వామ్యంలో దేశ రాజకీయాలకు మార్గదర్శి గా నిలిచిన చంద్రబాబు 14 ఏళ్ళు ముఖ్యమంత్రి గా తన పాలనలో రెండు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేసి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిన నాయకుడాన్నారు.

చంద్రబాబు 40ఏళ్ల సుధీర్ఘ రాజకీయ అనుభవం వున్న ప్రజానాయకులు గా మచ్చలేని ఆదర్శ నాయకుడున్నారు. చంద్రబాబు నాయుడు కి కూడా అవినీతి మరక అంటించాలి అనే దురుద్దేశం తోనే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఆధారాలు లేకపోయినా కేసు కట్టి జైల్లో పెట్టించారు అని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ని , అభివృద్ధి ని గాలికి వదిలి చంద్రబాబు నాయుడు ని ఎలా జైల్లో పెట్టించాలి నారా లోకేష్ ని ఎలా ఇరికించాలి , తెలుగుదేశం నాయకులు కార్యకర్తల పైన ఏ కేసులు పెట్టించాలి అనే ఆలోచించడం లాంటి వికృత చేష్టలు చూస్తుంటే ఇటువంటి సైకో ముఖ్యమంత్రి పరిపాలనలో ఉన్నామా అని ప్రజలు బాధపడుతున్నారు అని అన్నారు. ఎన్ని కుట్రలు, కుటంత్రాలు చేసిన చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకు వచ్చి, ఎన్నికల్లో గెలిచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేయడం తధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమళ్ళ ప్రకాష్,వెంకటరత్నం, నూతన్ ప్రసాద్,బెంగుళూరు కార్తీక్,కన్నయ్య, మనుబోలు రామయ్య,వెంకటేశ్వర్లు,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పనబాక కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు లో ఘనంగా పనబాక కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోదుగ వన వినాయక దేవస్థానం లో అభిమానుల ప్రత్యేక పూజలు నిర్వహించారు.గూడూరు అభివృద్ధి ప్రధాత, విశ్రాంత ఐ ఆర్ ఎస్ అధికారి డాక్టర్ పనబాక కృష్ణయ్య జన్మదిన వేడుకలు పనబాక దంపతుల అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు సమీపంలోని మోదుగ వన వినాయక దేవస్థానం లో అడవిలో వినాయకునికి అభిమానుల ప్రత్యేక పూజలు, అభిషేకం చేయించారు. అభిమానులు ఉడతా శరత్ యాదవ్,మేకా శివ కుమార్ యాదవ్ లు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం అభివృద్ధి లో పనబాక కృష్ణయ్య తనకంటూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారాన్నారు.ఈ కార్యక్రమం లో బోనుబోయిన చందు యాదవ్, సురేష్,సుజిత్,సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపిట్టం

**- మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఆదివారం హవెళి ఘన్పూర్ మండల పరిధిలోని రాజుపేట శివారులో హరితహారం లో భాగంగా ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముందుగా గ్రామంలోని రేణుక మాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో ఈత వనం పెంచేందుకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తులపై ఆధారపడి జీవించేవారిని గత పాలకులు విస్మరించారని ఆరోపించారు. భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ కుల వృత్తులపై ఆధారపడి జీవించే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలని ఉద్దేశంతో వివిధ పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. గీత కార్మికులకు, పింఛన్ మంజూరు చేసిన ఘనత మన ప్రభుత్వం దే అన్నారు. హరితహారం లో భాగంగా భావితరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ రకాల ఫలాలను అందించే మొక్కలను నాటుతున్నట్లు చెప్పారు. స్వచ్ఛమైన కల్లు ను అందించే దిశగా చర్యలు చేపడుతూ ఈత వనాలను పెంచుతున్నట్లు చెప్పారు. మిషన్ కాకతీయ లో భాగంగా చెరువులు మరమ్మతులు చేసుకొని కట్టలపై ఈత మొక్కలు నాటుతున్నట్లు పేర్కొన్నారు. నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజపేట గ్రామ శివారులో సుమారు మూడు ఎకరాల్లో 2000 మొక్కలను నాటనున్నట్లు చెప్పారు.ప్రస్తుతం 800 మొక్కలు నాటుతున్నామని, మరో 1200 మొక్కలు త్వరలో నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ యం. లావణ్య రెడ్డి,రాజుపేట సర్పంచ్, సరిత సాయ గౌడ్, ఎంపీటీసీలు స్వప్న దుర్గా రావు, జ్యోతి సిద్దిరెడ్డి వాడి సర్పంచ్ యామి రెడ్డి, నాయకులు బిక్షపతి రెడ్డి, పాండురంగ రావు, బాబా గౌడ్, నారా గౌడ్, మరియు గౌడ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేతకాని ప్రభుత్వం చేతులు దులుపుకోవలని చుస్తే ఊరుకునేది లేదు

**- సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో మునుగోడు ఎన్నికలలో ప్రకటించిన్న దళితబంధు సకాలంలో ప్రతి ఒక దళితుడికి ఇవ్వాలని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. ఎన్నికలకు ముందు దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి తనే ముఖ్యమంత్రి గా 2వ ప్రభుత్వంలో కొనసాగుతూ రాజ్యభోగలు అనుభవిస్తూ దళితులను మోసం చేస్తూ ఓట్లు దండుకుంటున్నారని మండిపడ్డారు. మూడు ఎకరాల భూమి ఇస్తానని కనీసం ఒక గుంట భూమికుడా గ్రామాలలో పంచలేదని విమర్శించారు. రాష్ట్రంలో దళితులపట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై దళితులలో వ్యతిరేకత వస్తుందని మునుగొడులో దళితబంధు ఇస్తన్నని మోసం చేస్తున్నారని అన్నారు. గతంలో అందరికి ఇస్తానని చెప్పిన ప్రభుత్వం నేడు గ్రామంలో 2,4,7 అంటూ దళితులలో చిచ్చు పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం చెప్పిన పద్దతులలో ప్రతి దళితుడికి దళితులకు ఇవ్వాలని లేదంటే వచ్చే ఎన్నికలలో బుద్ధిచెప్తామని అన్నారు.

## పంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )కౌడిపల్లి ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి లో ఆశిరెడ్డి పదవ వర్ధంతి సందర్భంగా 15 మంది పంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. చిలుముల ఉమ్మడి జిల్లాలో ఎన్నో పదవులు అనుభవించి ప్రజలకు సేవలు చేసిన వ్యక్తి అని తెలిపారు. ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా లేనివారికి ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## శిల్పారామంలో బీహార్ కనెక్ట్ చేనేత హస్తకళ మేళ

**- ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన**





**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న బీహార్ కనెక్ట్ చేనేత హస్తకళా మేళకి రోజురోజుకు సందర్శకులు తాకిడి పెరుగుతోంది.మహిళల నుండి విశేష స్పందన వస్తోంది. మేళాలో భాగల్పూరి సారీస్, కేడి ఎంబ్రాయిడరీ చీరలు, మధుబని పెయింటింగ్ చీరలు, పెయింటింగ్ డ్రెస్ మెటీరియల్స్,ఖాదీ వస్త్రాలు, టికులి ఆర్ట్,ఫ్రేమ్స్,డిజైన్ కప్స్, చెక్క బొమ్మలు,మొదలైన చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.అలాగే వారాంతపు సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గురువర్యులు గిరీష్ చంద్ర,గిరీష్ దేవి శిష్య బృందం చే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించింది. అందులో భాగంగా పూర్వ రంగం,గజవదాన, సూర్యాష్టకం,బ్రహ్మాంజలి, నారాయణీయం, నటేశకౌతం, జతిస్వరం,దశావతారం, తిల్లాన,మంగళం మొదలైన అంశాలను ఆత్మిక,అక్షయ, తాన్విశ్రీ,శాన్వి,లీనా,సహారా తదితర కళాకారులు ప్రదర్శించిన నృత్యంతో సందర్శకులను విశేషంగా కట్టుకున్నారు.

## 40 ఏండ్లు ఏం చేయనోళ్లు మళ్లా ఏం చేస్తారు

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**



**మంథని (ప్రశ్న న్యూస్ )** 40 ఏండ్లు అధికారంలో ఉండి ఏం చేయనోళ్లు మళ్లా ఓట్ల కోసం వస్తున్నారని, ఇన్నేండ్లు ఏం చేయనోళ్లు మళ్లా ఏం చేస్తరని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు పొందిన వారితో ఏర్పాటు చేసిన మీ సేవ మా అదృష్టం కార్యక్రమంలో మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అనేక సంవత్సరాలు ఒకే కుటుంబం నియోజకవర్గాన్ని పరిపాలన చేసి మన గురించి ఆలోచన చేయలేదని ఆయన అన్నారు. ఈనాడు ఎమ్మెల్యేగా ఉంటూ రూ.2.75లక్షల జీతం తీసుకుంటూ ఏ ఒక్కరికి రూపాయి సాయం చేయడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. మన ఓట్లతో గెలిచి ఆస్తులు కూడబెట్టుకుని అమెరికాలో అనందంగా ఉంటున్నారే తప్ప ఏనాడు మన ఆకలి తీర్చాలని ఆలోచన చేయలేదని ఆయన విమర్శించారు. ఆనాడు మన గురించి ఆలోచన చేసి అన్నం పెట్టి ఉంటే ఈనాడు ఆకలి ఎందుకు ఉండేదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో పేద ప్రజలపై కపట ప్రేమ కురిపిస్తున్నారని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, ఎస్సీలకు భూములు ఇచ్చామని, రుణాలు ఇచ్చామని ప్రచారం చేస్తున్నారని, ఆనాడు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఉంటే ఇంకా పేదలు పూరి గుడిసెల్లో ఎందుకు ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఎస్సీలకు భూములు రుణాలు ఇచ్చి ఉంటే వాళ్ల బ్యాంకు ఖాతాల్లో రూపాయి నిల్వ ఎందుకు లేదన్నారు. కేవలం మాయమాటలు అబద్దాలతో అధికారంలోకి రావాలనే ఆలోచనలు తప్ప మన గురించి పట్టించుకోరన్నారు. ఏమీ చేయకున్నా మళ్లీ ఓట్లకు వస్తున్నారంటే మనం నిలదీస్తమనే భయం వాళ్లలో లేదని, ప్రజలకు ఏదీ చెప్పినా నమ్ముతారని అహంకారపూరితమైన నమ్మకం వారిలో ఉందన్నారు. ప్రతిపేదోడికి సొంతిల్లు ఉండాలనే సీఎం కేసీఆర్ సంకల్పాన్ని నెరవేర్చుతామని, తానే స్వయంగా మీ ఇంటికి వచ్చి సంప్రదాయబద్దంగా గృహప్రవేశం చేయిస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీ బిడ్డల భవిష్యత్ బాధ్యత తీసుకుంటానని, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూపాయి ఖర్చు లేకుండా చదివించే బాధ్యత తనదేనని అన్నారు. అంతేకాకుండా పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు సైతం తానే చేయిస్తానని, గతంలో మంథనిలో సామూహిక వివాహాలు జరిపించినట్లుగానే ఈసారి కాటారం కేంద్రంగా జరిపిస్తామని, మరోసారి మంథనిలో జరిపిస్తామని ఆయన పేర్కొన్నారు. మీలాంటి వాళ్లు అందుకున్న సేవలు మళ్లీ అందాలంటే నాలాంటి నాయకుడితోనే సాధ్యమనే సందేశాన్ని ప్రతి ఒక్కరు అందించాలని, మీకు మరోసారి సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ధేవతలగుట్టపై కన్నుల పండగా గణేష్ నిమ్మజనం



**బాలాపూర్ (ప్రశ్న న్యూస్)** వినాయక నవరాత్రి లో భాగంగా బోజ్జ గణపయ్యలు క్రమంగా పూజలను మూగించుకొని నిమజ్జనానికి ఉపక్రమిస్తున్న సమయం ఆసన్నమవుతుంది. గత ఏడు రోజులుగా వీధులలో ఎంతో సందడి నెలకొనగా మరి కొద్ది రోజులలో కొలవుదీరిన వినాయకులు గంగా ఒడికి చేరేందుకు సిద్దమవుచున్నారు. దీనిలో భాగంగా బాలాపూర్ మండల పరిధిలోని దేవతల గుట్టపై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడు7వ రోజు పూజలను అందుకుని ఆదివారం నాడు సాయంత్రం దేవతలగుట్ట పై శ్రీ స్వయంభూ హనుమాన్ దేవాలయం పరిసరాలలో ప్రకృతి సిద్ధముగా ఏర్పడిన నీటి కొలనులో నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మందాడి శివారెడ్డి, మదుకర్ రెడ్డి, సాకేత్, గిరి, కేశవరెడ్డి, ఆలయ పూజారి ఇంద్రమనిదూబే, అధిక సంఖ్యలో హజరైన భక్తులకు నిర్వాహకులు స్వామివారి తీర్థ ప్రసాధాలను అందచేసారు.ఈ నేపద్యంలో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి శివారెడ్డి దన్యవాధాలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లి క్యూ లైన్ లోనే నారాయణపేట భక్తుడు మృతి



**నారాయణపేట(ప్రశ్న న్యూస్)** తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాహర్ పేట విధి నుంచి బయలు దేరిన కొందరు భక్తుల్లో ఓ భక్తుడు ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో క్యూ లైన్ లోనే గుండెపోటుతో మృతి చెందిన విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నారాయణపేట ఎక్సైజ్ కార్యాలయంలో తాత్కాలిక పద్ధతిపై పని చేస్తున్న నరసప్ప (60)తోపాటు మరి కొందరు శనివారం తిరుపతికి ట్రైన్లో బయలుదేరారు. ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు క్యూ లైన్లో వెళ్తుండగా నర్సప్ప(60) ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైనట్లు వారి కుటుంబ సభ్యులకు మిగతావారు సమాచారాన్ని అందించారు.వెంటనే ఆ వార్డు కౌన్సిలర్ బసాపురం వెంకట రాములు మరికొందరు ఆదివారం ప్రత్యేక వాహనంలో తిరుపతికి బయలుదేరి వెళ్లారు. మృతుడు నర్సప్పకు భార్య గోవిందమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఎక్సైజ్ ఆఫీసులో దాదాపు 25 ఏళ్లకు పైగా ప్రైవేటుగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## గణపయ్యకు ప్రత్యేక పూజలు





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీలో ప్రతిష్టించిన పంచముఖ వినాయక విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కూచిపూడి గురువు కె. విజయలక్ష్మి కుమారి శిష్యురాలు కుమారి సవెల్లి ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో నాట్యబృందం శివతాండవం నాట్యాన్ని ప్రదర్శించారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ ప్రాంతీయ అధికారి కె.వి.ఎన్.భరణి కుమార్ ఆనంద్ బాగ్ శాఖ నిర్వహణాధికారి సురేష్ కటారి, వినియోగదారుల సేవా అధికారి సునీల్ కాలనీ చిన్నారులకు బహుమతులు అందజేశారు.

## ప్రభుత్వానికి అంగన్వడీ అవేదన పట్టదా?

**- పద్నాలుగోవ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు**

**- ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి**



రాయికల్(ప్రశ్న న్యూస్) అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు పద పద్నాలుగోవ రోజు కు చేరుకున్నాయి.ఎంత వేడుకున్నా స్పందించని ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర తెలంగాణ మమ్మల్ని పట్టించుకోవడం లేదన్నారు మేము మీ తెలంగాణ ఆడబిడ్డలం మమ్మల్ని భాద పెట్టకుండా మా సమస్యలను పరిష్కరించండి.



**ప్లీజ్ అంటూ అవేదన వ్యక్తం..** అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని,ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు,హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు.60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్లు సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనికనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ గుర్తించక అన్యాయంగా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాధ్యతలు అప్పగించడంతో మనోవేదకు గురు అవుతున్నామనిప్రభుత్వాలు మా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ మిట్ట పెల్లి పద్మ, రోజా, లావణ్య, రమాదేవి, పద్మ, రాధ, రమ, ఉమాదేవి,రాజేశ్వరి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏ.వి.నగర్‌లో అలరింస్తున్న బోజ్జ గణపయ్య పూజలు





తుర్కేంజాల్ (ప్రశ్న న్యూస్) గణేష్ నవరాత్రులలో భాగంగా వీదివీధిన కొలువైన గణనాధుల విశేష పూజలతో పండగ వాతావరణం ఉట్టిపడుతుంది. తుర్కేంజాల్ గ్రామ పరిధిలోని ఏ.వి.కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రతిరోజు కాలనీవాసులు అత్యంత భక్తి శ్రద్దలతో అహ్లాదకరమైన వాతావరణంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తు భక్తి పారవశ్యంలో మునిగి తేలుచున్నారు. అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన మండపంలో బోజ్జ గణపయ్య కోలువు తీరగా కాలనీ వీధులను రంగురంగు విద్యుత్ దీపాతోరణాలతో అలంకరించారు. ఇక కాలనీ వాసులందరు తమ పిల్లాపాపలతో మండపంలో జరిగే పూజా కార్యక్రమాలకు హజరై స్వామి వారి తీర్ధ ప్రసాధాలను స్వీకరిస్తున్నారు. అలాగే పూజల అనంతరం మండపం వద్ద నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగ చిన్నపిల్లల నృత్యాలు, వారువేసే స్టెప్పులు పలువురిని ఆశ్చర్యచకితులను చేస్తున్నాయి. పూజలకు వచ్చే భక్తులు తమ శక్తానుసారం ప్రసాధాలను తెచ్చి స్వామి వారికి నివేధించి భక్తులకు వితరణ చేస్తు గొప్ప అనుభూతిని పొందుతున్నారు.

## గణేష్ ఊరేగింపులో బురఖా ధరించి డ్యాన్స్ చేసిన వ్యక్తి.. అరెస్ట్ చేసిన పోలీసులు



చెన్నై: గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా ఒక వ్యక్తి బురఖా ధరించి డ్యాన్స్ చేశాడు. (%మీఖఅ షముతీఅఅస్త్ర ఎబతీను ఖుఅఎవం%) ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 21న గణేష్ నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా కొందరు యువకులు సందడి చేశారు. అందులోని ఒక వ్యక్తి బురఖా ధరించి డ్యాన్స్ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. కాగా, వైరల్ అయిన ఈ వీడియోపై ఫిర్యాదు అందడంతో పోలీసులు స్పందించారు. గణేష్ ఊరేగింపులో బురఖా ధరించి డ్యాన్స్ చేసిన వ్యక్తిని విరుతంపట్టుకు చెందిన అరుణ్ కుమార్‌గా గుర్తించారు. వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించాడన్న ఆరోపణలపై కేసు నమోదు చేసి అతడ్ని అరెస్ట్ చేశారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## జేడీ(ఎస్)కు ఎదురుదెబ్బ.. బీజేపీతో పొత్తు నేపథ్యంలో సీనియర్ ముస్లిం నేత రాజీనామా



బెంగళూరు: కర్ణాటకలోని జనతాదళ్ సెక్యులర్–జేడీ(ఎస్) పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేసేందుకు ఇటీవల ఎన్డీఏ కూటమిలో చేరింది. ఈ నేపథ్యంలో సీనియర్ ముస్లిం నేత జేడీ(ఎస్)కు రాజీనామా చేశారు. ( %వీబంశ్రీఅఎ శ్రీముసవతీ నబఊం జీణ(రా%) ) కర్ణాటకలో ఆ పార్టీ ఉపాధ్యక్షుడైన సయ్యద్ షఫీవుల్లా జేడీ(ఎస్)ను వీడారు. వర్గాలు, కులాల మధ్య చీలికలు తెచ్చే పార్టీ (బీజేపీ)లో జేడీ(ఎస్) చేరిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జేడీ(ఎస్)లో తాను కొనసాగడం చాలా కష్టమని అన్నారు. 'గత 30 ఏళ్లుగా పార్టీ(జేడీఎస్)తోనే ఉన్నా. మా పార్టీ సెక్యులర్ అన్న భావన ఉంది. ఇప్పుడు నా పార్టీ వర్గాలు, కులాల మధ్య చీలికలు సృష్టించే, మతపరమైన ఎజెండాను ప్రచారం చేసే పార్టీ(బీజేపీ)తో చేతులు కలిపారు. సెక్యులర్ నాయకులమైన మేం దానిని వ్యతిరేకిస్తున్నాం' అని ఆయన అన్నారు. కాగా, కర్ణాటకలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు నెలకొన్న సమస్యలను సయ్యద్ షఫీవుల్లా ఎత్తి చూపారు. దేశం అభివృద్ధి చెందాల్సిన మార్గం అది కాదని తెలిపారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టే బీజేపీతో లౌకిక శక్తులు ఏకీభవించడం లేదని చెప్పారు. దేశంలో విద్వేషాన్ని ప్రచారం చేసే పార్టీతో పొత్తు కలిగి ఉండటం తన లాంటి వ్యక్తులు సర్దుబాటు చేసుకోవడం కష్టమని అన్నారు.

## బ్రిజ్ భూషణ్ సింగ్ ఏ ఒక్క అవకాశాన్నీ వదల్లేదు..

### మహిళా రెజ్లర్లకు లైంగిక వేధింపులపై ఢిల్లీ పోలీసుల నివేదిక

న్యూఢిల్లీ: బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ అవకాశం దొరికిన ప్రతిసారీ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించినట్లు ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టుకు పోలీసులు తెలిపారు. అదేవిధంగా మహిళా రెజ్లర్ల ఆరోపణలపై విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ బ్రిజ్ భూషణ్‌కు క్లీన్ చిట్ ఇవ్వలేదనే విషయాన్ని పోలీసులు కోర్టులో ప్రస్తావించారు. ఈ మేరకు పోలీసులు ఢిల్లీ కోర్టుకు నివేదిక సమర్పించారు. ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు తజకిస్థాన్ వెళ్లిన మహిళా రెజ్లర్లలో ఒకరిని బ్రిజ్ భూషణ్ తన గదికి పిలిచి గట్టిగా కౌగిలించుకున్నాడని, ఆమె ప్రతిఘటించడంతో ఓ తండ్రిలా తాను ఈ ఇలా చేశానని చెప్పాడని పోలీసులు తమ నివేదికలో పేర్కొన్నారు. అంతేగాక అనుమతి లేకుండా తన చొక్కాను బ్రిజ్ భూషణ్ పైకి ఎత్తాడని మరో మహిళా రెజ్లర్ ఫిర్యాదు చేసిందని, ఈ రెండు ఘటనలు బ్రిజ్‌భూషణ్ ఉద్దేశపూర్వకంగానే ఆ పనులు చేశాడనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని పోలీసులు కోర్టుకు తెలిపారు. కాగా, కొన్ని నెలల క్రితం బ్రిజ్ భూషణ్ తమను లైంగికంగా వేధిస్తున్నాడని ఓ మైనర్‌తో పాటు ఏడుగురు మహిళా రెజ్లర్లు ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తర్వాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో మైనర్ రెజ్లర్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నది.

# కుర్మం సంఘం ఆధ్వర్యంలో ఘననాథునికి ఘనంగా పూజలు





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) భాగ్యనగరం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు ఆరవై ఐదు వేల గణేష్ మండపాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. హైదరాబాద్ మహానగరం లో వీధి వీధిన వినాయక మండపాలతో ఆధ్యాత్మిక శోభతో పాటు అందంగా ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో మండప ప్రాంగణం వెలుగులతో వెదజల్లుతూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భాగ్యనగరంలో హిందువులు ప్రధమ దైవం అయిన విఘ్నేశ్వరుడుని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. నవరాత్రులు బొజ్జగణపయ్య కు ఇష్టమైన ప్రసాదాలు చేయడమే కాకుండా, భక్తితో భజనతో ఆయన కీర్తనలు పఠిస్తారు. పసి పిల్లలకు వినాయకుని ఇతివృత్తం వివరంగా వివరిస్తూ పసిహృదాలయకు ఆరాధ దైవం విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడని భగవంతుని విశిష్టతను పిల్లలకు తెలియజేస్తారు. ఈ పదకొండు రోజులు వినాయక పూజ లో పదహారు రకాలైన సేవలతో స్వామివారిని తృప్తి పరిచి స్వామి ఆశీర్వాదాన్ని సొంతం చేసుకోవడం సనాతన ధర్మం. అలాగే అజ్ఞానం నుండి జ్ఞానం వైపుకు, చీకటి నుంచి వెలుగులోకి, దానివత్వం నుండి మానవత్వానికి, మానవత్వం నుంచి దైవత్వం వైపు భక్తుల మనస్సును పురోగమింప చేయడానికే భక్తి శ్రద్ధలతో పూజలు ఘనంగా నిర్వహించి స్తాం. మరో విషయం ఏమిటంటే మనది పరిగెత్తే కాలం, ఎవరికి విశ్రాంతి లేదు. వేదమంత్రాలను అర్థం చేసుకోవడం కష్టమైన పని. పూజ కష్టమని భావించి వదిలేస్తున్నాం. ఇది మన సాంప్రదాయం కాదన్నారు. పూజ పదహారు ఉపచారాలన్నా రోజు మనింట్లో మనం చేసే పనులే కానీ కొత్తవి కావు అంటున్నారు ఘనాపాటిలు. ఈ నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ లో శ్రీ కట్ట మైసమ్మ నగర్ లో శ్రీ బీరప్ప కుర్మం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిన స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్. ముద్దం పూజలు ఘనంగా నిర్వహించి భగవంతుని చిన్న కోరిక కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎటువంటి ఆటంకులు వారి దరి చేరకుండా చూడు స్వామీ అంటూ కోరుకున్నారు. అలాగే బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని సుమారు రెండు వందలు పైగామండపాలు ఏర్పాటు చేసినట్లు, ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపడుతున్నారు, బోయిన్ చెరువులో నిమజ్జనం చేసే సమయంలో పసి పిల్లలను, వృద్దుల పట్ల జాగ్రత్త వహించాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పేర్కొన్నారు. అలాగే నిన్న జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయశాంతి డివిజన్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంలో స్థానిక సమస్యలుఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. గత ఎనిమిది ఏళ్లుగా శ్రీ బీరప్ప కుర్మం సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు , ఈరోజు వేలం పాటలో లడ్డు పదివేల రూపాయలకు స్థానిక భక్తులు సొంతం చేసుకున్నారని పోచయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సెక్రెటరీ దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, బిఆర్ఎస్ సినియర్ నాయకులు కర్రీ జంగయ్య, బోయిన్పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, చందు , బోయిన్పల్లి రిటైర్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ, శ్రీ బీరప్ప కుర్మం సంఘం ప్రతినిధులు పోచయ్య, లింగం, పరుశురాం, తిరుపతి, బిఎస్పి రాజయ్య ,అయిలీ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**- తెలంగాణ సగర సంఘం కార్యాలయం ప్రారంభం**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గారికి అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో సగర (భగీరథ సగర ) సంఘం కమ్యూనిటీ హాల్ లో 3వ అంతస్తును రూ.32 లక్షల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, సగర కార్యలయంను ఆదివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు అన్ని వర్గాలకు ప్రాధాన్యతను కల్పిస్తూ ఆత్మగౌరవంతో బ్రతికే విధంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని అన్నారు. అన్ని వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే ఆర్థిక సమానత్వంతో పాటు సమాజంలో సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ ఆదేశాలతో అన్ని కులాలకు నియోజకవర్గంలో తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలతో సామాజిక కోణంలో సహాయ సహకారాలు అన్ని వర్గాలకు అందిస్తామని హామీ ఇచ్చారు. పనిచేసే ప్రభుత్వాలను భవిష్యత్తులో ఆధరించాల్సిన బాధ్యత ప్రజలకు ఉంటుందని ప్రభుత్వ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సగర జాతికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని తెలిపారు. కోకాపేటలో ఆత్మగౌరవ భవనం కోసం 2 ఎకరాల భూమి,రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అంజయ్య నగర్ లోని సగర సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సగర సంఘం భవనం 3వ అంతస్తు నిర్మాణం కొరకు ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ తో నిర్మించడం జరిగినదని, భవనం నేటితో అందుబాటులోకి రానుందని, ఈ రోజు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్లు, వేడుకలు, నిర్వహించుకునేందుకు వీలుగా ఉందన్నారు. సగరుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధమని,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈమెరకు సగర సంఘం సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే సగర సంఘం భవనం 3వ అంతస్తు నిధులు కేటాయించి సహకరించిన ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ అనాదిగా సమాజంలో అణగారిన వర్గాలుగా ఉన్న స్వల్ప సంఖ్యాకుల కులాలకు ప్రాధాన్యతనిస్తున్న మొదటి ప్రభుత్వం కేసీఆర్ దేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సగర జాతికి తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుందని తెలిపారు. కోకాపేట లో ఆత్మగౌరవ భావనం కోసం 2 ఎకరాల భూమి, 2 కోట్ల నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర సగర సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమ జాతి ప్రయోజనాల కోసం పాటుపడే ప్రభుత్వాలకు, పాలకులకు తాము ఎల్లప్పుడూ వెన్నంటూ ఉంటామని తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికలలో అధికార పార్టీ చేసిన అభివృద్ధి సహకారాన్ని దృష్టిలో పెట్టుకొని మరోసారి కెసిఆర్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవిముదిరాజు, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు నరసింహసాగర్, భగీరథ సగర ఆత్మగౌరవ భావన వెల్ఫే ట్రస్ట్ చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరి కిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సగర, రాష్ట్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల స్రవంతి సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, జాతీయ నాయకులు వెంకటరావు సగర, ఉదయ సగర, మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజ్, గ్రేటర్ గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సగర, ప్రధాన కార్యదర్శి వెంకట రాములు సగర, కోశాధికారి రామస్వామి సగర, రాష్ట్ర సగర సంఘం నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతీయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రాణం నిలిపే రక్తపు బొట్టు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవ సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా అర్బన్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేంద్ర ఆధ్వర్యంలో మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో సేవా సప్తాహం కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర యువమోర్చా ఆధ్వర్యంలో ప్రతిదిన శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. బడుగు బలహీన వర్గాలను మహిళలు యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరే విధంగా మోడీ కృషి చేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్తులో కూడా ప్రతి ఒక్కరికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసి వ్యాక్సిన్ కూడా ఉచితంగా అందించారన్నారు.

రామన్న తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేసి తీరుతామని నిరంకుశ కేసీఆర్ పాలనను అంతమొందించి బిజెపి చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, ముువ్వా సత్యనారాయణ, కొరదాల నరేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, గంగల రాధాకృష్ణ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ బిజెపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ భరత్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు మదనాచారి, బీజేవైఎం జిల్లా కార్యాలయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఆనంద్ కుమార్, మహేందర్, సత్యం, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## గణపయ్యకు గరికతో పూజ చేసిన చిన్నారులు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన పంచముఖ వినాయక మండపంలో ప్రతిరోజు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కాలనీలో ఉన్న చిన్నారులతో వినాయకుడికి గరిక పూజ నిర్వహింపజేసి వారికి ఆశీర్వచనం ఇచ్చారు. చిన్నారుల తల్లిదండ్రులు వారికి సహకరించారు. పూజలో పాల్గొన్న చిన్నారులకు సంక్షేమ సంఘం వారు చిరు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుభాష్, కాలనీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు కి పట్టిన గతే కెసిఆర్ కు పడుతుంది

**తుమ్మల రాజిరెడ్డి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు**



మంథని (ప్రశ్న న్యూస్ ) అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా ఈరోజు మంథనిలో అంగన్వాడి సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంగన్వాడీలు చేస్తున్న పోరాటం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని గతంలో అంగన్వాడీలపై భాష్ప వాయువు ప్రయోగించి గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు నాయుడు ఈరోజు జైలులో ఊచలు లెక్క పెడుతున్నాడని విమర్శించారు. అంగన్వాడి ఆడపడుచులతో పెట్టుకుంటే కెసిఆర్ కు కూడా అదే గతి పడుతుందని గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో ఎందరో నియంత ముఖ్యమంత్రులను ఎదిరించి పోరాడిన చరిత్ర సిఐటియుకు ఉన్నదని అన్నారు. అంగన్వాడిల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఐసిడిఎస్ లో 90 శాతం దళితులు,గిరిజనులు బలహీన వర్గాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారు. అందులో 100% శాతం మహిళలే ఉన్నారని వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగచ్చి వీరి న్యాయమైనా డిమాండ్ లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సారయ్య,సురేష్,రమేష్, బూడిద గణేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజ రాణి, అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం బారీగా చేరుతున్న కాంగ్రెస్‌శ్రేణులు

**మీ కండగా ఉంటానని జెడ్పి చైర్మన్ పుట్ట మధు**



మంథని( ప్రశ్న న్యూస్ )మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హర్, కాటారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా మహాదేవ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. మంథని పట్టణంలోని రాజగృహ లో మంథని భీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, ఖాయమని వారు తెలిపారు.

## అమెరికా షాపింగ్ మాల్‌లో కాల్పులు.. ముగ్గురు యువకులు మృతి

జార్జియా: అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తుపాకీ ఘర్జించింది. జార్జియా అట్లాంటాలోని ఓ షాపింగ్ మాల్‌లో దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. దీంతో ముగ్గురు యువకులు మరణించారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు (స్థానిక కాలమానం) అట్లాంటాలోని షాపింగ్ మాల్‌లోకి ప్రవేశించిన సాయుధుడు యువకులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాడని పోలీసులు తెలిపారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ముగ్గురు బాధితులు చికిత్స పొందుతూ మరణించారని వెల్లడించారు. కాల్పుల గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. మృతుల్లో ఒకరికి 17 ఏండ్లు, మరోకరికి 20, మూడో వ్యక్తికి 30 ఏండ్ల వయస్సు ఉంటుందని చెప్పారు. మృతులను ఇంకా గుర్తించలేదని, ఈ ఘటనపై కేసు నమోదుచేసిన దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గ ప్రజలందరు చల్లగా ఉండాలి,సకల శుభాలు కలగాలి అని మంథని టౌన్ లో విశ్వబ్రాహ్మణ వాడ, నాయి బ్రాహ్మణవాడ, పద్మశాలి వీధి, పే%శీ%జర్ కట్ట. రెడ్డి సంఘం, మహాలక్ష్మి వీధి, లక్ష్మీనారాయణ గుడి వీధి. వాగు గడ్డ లలో వినాయక మండపాలను దర్శించుకొని పూజలు చేసిన మంథని ఎమ్మెల్యే. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో క్షేమంగ ఉండాలి అని ప్రత్యేక పూజలు చేసినారు వారి వెంట మండల కాంగ్రెస్ టౌన్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని టౌన్ లో నాయి బ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి 3 లక్షలు మరి పద్మశాలి కమ్యూనిటీ హాల్ 5 లక్షలు భవన నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అనంతరం ఆయనను సత్కరించిన ఆ వీధి గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవ సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా అర్బన్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేంద్ర ఆధ్వర్యంలో మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో సేవా సప్తాహం కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర యువమోర్చా ఆధ్వర్యంలో ప్రతిదిన శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. బడుగు బలహీన వర్గాలను మహిళలు యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరే విధంగా మోడీ కృషి చేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్తులో కూడా ప్రతి ఒక్కరికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసి వ్యాక్సిన్ కూడా ఉచితంగా అందించారన్నారు. రామన్న తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేసి తీరుతామని నిరంకుశ కేసీఆర్ పాలనను అంతమొందించి బిజెపి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, మువ్వా సత్యనారాయణ, కొరదాల నరేష్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, గంగల రాధాకృష్ణ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ బిజెపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ,బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ భరత్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు మదనాచారి,బీజేవైఎం జిల్లా కార్యాలయ కార్యదర్శి జితేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,ఆనంద్ కుమార్, మహేందర్,సత్యం,బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కార్ సేవ సమితి ఆధ్వర్యంలో మదినగూడ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని హాఫిజ్ పెట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యాక్రమంలో భక్తులకు అన్న సమారాధన చేశారు.
ఈ కార్యక్రమంలో మియాపూర్ ఏసీపీ నారిసింగ్ రావు,సిఐ ప్రేమ కుమార్,మాదాపూర్ కార్పరేటర్ జగదీశ్వర్ గౌడ్, చందానగర్ కార్పరేటర్ మజుల రఘునాథ్ రెడ్డి,ఓంకార్ సేవ సమితి సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు, నాయకులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మంథని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి స్పూర్తిగా మహాలక్ష్మి పథకం

**కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రథమ పథకం మహాలక్ష్మి పథకం**

**శ్రీధర్ బాబు చొరవతో మేనిఫెస్టోలో చోటు**



మంథని (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం విశేషం. ఈ పథకం రూపకల్పనలో మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని స్పూర్తిగా తీసుకున్నట్లు స్పష్టం అవుతుంది. మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా ఉన్న ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మహిళలకు లబ్ధి చేకూర్చే మహాలక్ష్మి పథకం రాబోయే ఛార్జింగ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎంతో లబ్ధి చేకూరుస్తుందని చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతుంది. మహిళలను ఆకట్టుకునే మహాలక్ష్మి పథకం మేనిఫెస్టోలో మొదటి పథకంగా ప్రవేశపెట్టడం వెనుక శ్రీధర్ బాబు మంథని మహాలక్ష్మి అమ్మవారిని స్పూర్తిగా తీసుకున్నట్లు తెలుస్తోంది. మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ఎంతో మహిమాన్విత కలిగిన అమ్మవారిగా ప్రసిద్ధిగాంచింది. ముఖ్యంగా ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు తో పాటు అమ్మవారిని దర్శించుకున్న అనేకమంది మంథని సందర్శించినప్పుడు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం యొక్క ప్రతిష్టతను తను ప్రవచనం చెప్పే ప్రతిచోట ప్రస్తావించిస్తుండడం విశేషం. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 పథకాల్లో మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో మేలు చేసే పతకంగా తీసుకోవడం అది కూడా మంథని మహాలక్ష్మి అమ్మవారి స్పూర్తితో శ్రీధర్ బాబు ముందుకు తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచిన మహాలక్ష్మి అమ్మవారు పేరున ఒక ప్రత్యేక పథకాన్ని తీసుకురావడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం నెలకొంది. ఈ పథకాన్ని పగడ్బందీగా అమలుపరిచేందుకు తగు జాగ్రత్త చర్యలు తీసుకున్న తర్వాతే ఈ పథకాన్ని రూపకల్పన చేసినట్లు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తెలిపారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముమ్మ సత్యనారాయణ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వ సత్యనారాయణ దర్శించుకున్నారు. ఈ మేరకు హఫీజ్ పేట్, మియాపూర్, చందానగర్, మాదాపూర్ డివిజన్లలో ఓంకార సేవ సమితి,శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్, శ్రీ లక్ష్మి నగర్ ఓనర్స్ అసోసియేషన్,సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల సందర్భంగా ముఖ్య అతిధిగా మొవ్వా సత్యనారాయణ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ధోనిపూడి శివరామకృష్ణ ప్రసాద్,నాగులు గౌడ్,సాయి రామ్ గౌడ్,కబీర్ కౌశల్,సుహాసిని గౌడ్, యువతేజ్ గౌడ్,శ్రీధర్ గౌడ్, మోహన్ గౌడ్,శ్రీధర్,మాణిక్ రావు,జగన్ గౌడ్,బాబు రెడ్డి గారు, అజిత్ గారు,రవి గౌడ్ గారు, బాలు చౌదరి,బీజేపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలభారత గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించిన

**కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ..!!**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ పట్టణంలోని బాలభారత గణేష్ మండలి ఆధ్వర్యంలో కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ ఆదివారంనాడు బాలభారత గణేష్ మండలి దగ్గర అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించిన కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ ఈ సంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పాల్గొని అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఈ అన్న సంతర్పణ కార్యక్రమంలో భక్తులు చుట్టుపక్కల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని బాలభారత గణేష్ మండలి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా గణనాధుని ఇలా వేడుకొని బొజ్జ గణపయ్య మెదక్ పట్టణ ప్రజలందరినీ చల్లగా చూడు స్వామి అంటూ ఆయు ఆరోగ్యాలతో ప్రజలందరినీ సుఖ సంతోషాలతో చల్లగా చూడు బొజ్జ గణపయ్య అని కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మేడిశెట్టి శ్యామ్ రావు, నాగమల్లి రవి, బట్టి విజయ్, చికోటి నాగరాజు, బట్టి రమేష్, వంజరి నాగరాజు, మరియు ఆలయ కమిటీ సభ్యులు విఘ్య పంతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 2024లో బీజేపీకి సర్‌ప్రైజ్

సంపదలో అసమానతలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఇండియా పేరు మార్పు ఇవన్నీ వాటి నుంచి దృష్టి మరల్చేందుకే అన్నారు. తమ సొంత బలాన్ని నిర్మించుకోకుండా దృష్టి మరల్చడం ద్వారా ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందని రాహుల్ ఎద్దేవా చేశారు. కర్ణాటకలో బీజేపీ కట్టుకథలకు అవకాశం ఇవ్వని విధంగా ఎన్నికల్లో పోరాడామని చెప్పారు. ఈరోజు మీరు చూశారు కుల గణన ఆలోచన నుంచి దృష్టి మరల్చడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇది ప్రజలు కోరుకునే ప్రాథమిక విషయం అని వారికి తెలుసు ఆ చర్చను వారు కోరుకోవడం లేదు' అని లోక్‌సభలో బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై ఇటీవల బీజేపీ ఎంపీ రమేశ్ బిధూరి వ్యాఖ్యలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు.మేము ఒక పాయింట్‌ను టేబుల్‌పైకి తెచ్చినప్పుడల్లా వారు దృష్టి మరల్చడానికి ఈ రకమైన ప్రయత్నాలు చేస్తారు మీడియాను బీజేపీ నియంత్రించే పరిస్థితిలో దానిని ఎలా ఎదుర్కోవాలో మేము ఇప్పుడు నేర్చుకున్నాం' అని రాహుల్ గాంధీ అన్నారు. రాజస్థాన్‌లో సాంఘిక సంక్షేమ పథకాల కారణంగా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ ఎన్నికలపై కూడా రాహుల్ మాట్లాడారు. తెలంగాణలో జరగనున్న ఎన్నికల గురించి చూస్తే తాము క్రమంగా బలపడుతున్నామని, అక్కడ బీజేపీ ఉనికిలో లేదన్నారు. ఇక్కడ కమలం పార్టీ ప్రభావం పడిపోయిందన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ వ్యతిరేకత పెద్దగా లేదన్నారు. దేశంలో ప్రధాన సమస్యలు సంపద కేంద్రీకరణ, సంపదలో భారీ అసమానతలు, భారీ నిరుద్యోగం, అట్టడుగు కులాలు, ఓబీసీలు, గిరిజన వర్గాలకు భారీ అన్యాయం, ధరల పెరుగుదల అని ఆయన అన్నారు.

# అదంతా తూచ్..

కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య పక్కపక్కనే నిలబడి చేతులు కలిపి నవ్వుతూ ఫొటోలు దిగారు. దీంతో నిజంగానే స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ పంచాయితీ కొలిక్కి వచ్చింది అనుకున్నారంతా. కానీ అదంతా తూచ్ అంటూ తాటికొండ రాజయ్య బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. బీ ఫాం తనదేనంటూ బాంబ్ పేల్చారు. ఒకవేళ సీటు కేటాయించని పక్షంలో పోటీ చేసే విషయాన్ని కాలమే నిర్ణయిస్తుందంటూ యూటర్న్ తీసుకున్నారు రాజయ్య. లింగాలగణపురం మండలం వడ్డీచర్లలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా మీడియాతో మాట్లాడిన రాజయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ విదేశాలకు వెళ్లే ముందు కలిశానని, అప్పుడు టికెట్ నీకే అని చెప్పారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ప్రకటించినప్పుడు కేటీఆర్ లేకపోవడంతో మళ్లీ రెండు రోజుల క్రితం సమావేశమైనట్లు తెలిపారు. అయితే తనకు ఎమ్మెల్సీగా గానీ ఎంపీగా కానీ అవకాశం ఉందని చెప్పినట్లు స్పష్టం చేశారు. అయితే అప్పటివరకు స్టేట్ కార్పొరేషన్ నామినేటెడ్ పదవి తీసుకొమ్మన్నట్టు చెప్పుకొచ్చారు.ఈ నేపథ్యంలోనే అక్కడే ఉన్న ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి కేటీఆర్‌తో ఫోటోలు దిగినట్టు రాజయ్య తెలిపారు. అయితే ఆ ఫొటోలు చూసి మీడియాలో రకరకాల ఊహాగానాలు ఊపందుకున్నాయని వాటి వల్ల కార్యకర్తల్లో ఆందోళన నెలకొందన్నారు రాజయ్య. కడియంతో తాన కలిసిపోలేదని రాజయ్య చెప్పుకొచ్చారు. ఆయనతో ఎలాంటి చర్చలు సంప్రదింపులు జరగలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీ ఫాం తప్పకుండా తనకే వస్తుందని రాజయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక వేల టికెట్ రాకపోతే బరిలో నిలిచేది కాలమే నిర్ణయిస్తుందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్వే రిపోర్టులు తెచ్చుకొని మార్పులు చేర్పులు ఉంటాయంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం బీఆర్ఎస్ అభ్యర్థులను మాత్రమే ప్రకటించారు ఇంకా బీ ఫాంలు ఇవ్వలేదంటూ ధీమా వ్యక్తం చేశారు తాటికొండ రాజయ్య. ఈ క్రమంలోనే మీడియాలో వస్తున్న కథనాలను రాజయ్య ఖండించారు.

# అప్పుడే అయిపోలేదు.. ఇంకా మిగిలే ఉంది

న్యాయమూర్తి అడిగారు. కాగా ఎలాంటి ఇబ్బంది పెట్టలేదని చంద్రబాబు సమాధానమిచ్చారు. మొదటి రోజు 11.30 గంటలకు విచారణ మొదలైందని సీఐడీ అధికారి చెప్పగా అది నిజమేనా అని తెలుసుకున్నారు. థర్డ్ డిగ్రీ ఏమైనా ప్రయోగించారా అని కూడా న్యాయమూర్తి అడిగారు. అయితే తాను విచారణకు పూర్తిగా సహకరించానని జడ్జికి చంద్రబాబు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించారా అని కూడా అడిగి తెలుసుకున్నారు. అయితే చంద్రబాబు బెయిల్ పిటిషన్ పెండింగ్‌లో ఉందని దానిపై సోమవారం వాదనలు వింటామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తెలిపారు. కాగా విచారణలో అధికారులు ఏం గుర్తించారో బయటపెట్టాలని న్యాయమూర్తి చంద్రబాబు కోరారు. దానికి విచారణ సమయంలో అలాంటి విషయాలు బయటపెట్టడం సరికాదని చంద్రబాబుకు జడ్జి బదులిచ్చారు. విచారణ ఇంకా చేయాల్సి ఉందన్నారు. ఇదిలా ఉండగా సీఐడీ రిమాండ్ పొడిగింపు పిటిషన్‌పై ఆదేశాల సమయంలో చంద్రబాబు లాయర్లపై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఒకటికి పది పిటిషన్లు వేయడం వల్ల విచారణ చేయడం ఎలా అని ఒకే అంశంపై వరుస పిటిషన్ల వల్ల కోర్టు సమయం వృథా అవుతుందన్నారు.అంతకు ముందు ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏపీ సీఐడీ విచారణ రెండో రోజు ముగిసింది. తొలి రోజు శనివారం చంద్రబాబును దాదాపు 50 ప్రశ్నలు అడగగా, రెండో రోజు ఆదివారం సైతం అంతకుమించి సీఐడీ అధికారులు టీడీపీ అధినేతపై ప్రశ్నల వర్షం కురిపించారు. మరోవైపు నేటితో చంద్రబాబుకు సీఐడీ కస్టడీ ముగియనుంది. దాంతో చంద్రబాబును రాజమండ్రి జైలు నుంచి వర్చువల్ గా ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచింది సీఐడీ. మొత్తం 30 అంశాలపై 120 వరకు ప్రశ్నలు సంధించి చంద్రబాబు నుంచి సీఐడీ కొన్ని వివరాలు రాబట్టారు. డాక్యుమెంట్స్ చూపించి నిధులు ఎలా కేటాయించారని సీఐడీ డీఎస్పీ ధనుంజయుడు నేతృత్వంలోని అధికారులు ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా నిధుల తరలింపుపై సీఐడీ తమ అనుమానాలను విచారణలో ప్రస్తావించింది. మొత్తంగా రెండు రోజుల్లో 12 గంటలపాటు చంద్రబాబును సీఐడీ అధికారులు స్కిల్ డెవలప్ మెంట్ పై ప్రశ్నించారు. ప్రాజెక్టు విలువను ఎలా నిర్ణయించారు. సీమెన్స్ కంపెనీకి తెలియకుండా ఆ కంపెనీ పేరుతో జీవో ఎలా ఇచ్చారని సీఐడీ చంద్రబాబును ప్రశ్నించింది. జీవోకి విరుద్ధంగా ఒప్పందం ఎలా చేశారు. 13 చోట్ల నోట్ ఫైళ్లపై చంద్రబాబు సంతకం చేసి అధికారులపై ఎందుకు ఒత్తిడి చేశారని ప్రశ్నించి కొన్ని వివరాలు రాబట్టింది. అయితే విచారణకు చంద్రబాబు పూర్తి స్థాయిలో సహకరించలేదని, మరిన్ని వివరాలు రాబట్టేందుకు మరికొన్ని రోజులు కస్టడీకి ఇవ్వాలని సీఐడీ అధికారులు కోర్టును కోరారు.

# కాంగ్రెస్ నుంచి బీసీలకు 34 సీట్లు ఇవ్వాల్సిందే

నాయకులంతా నిర్ణయించినట్లు వెల్లడించారు. సోమవారం ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేత రాహుల్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలుస్తానని మధుయాష్కీ తెలిపారు. బీసీలకు బీఆర్ఎస్ 23 సీట్లు ఇచ్చిందన్న ఆయన, కాంగ్రెస్‌లోనూ బీసీలకు న్యాయం చేస్తామని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఏ యే నియోజకవర్గాల్లో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉంటారో ఆయా సీట్లను బీసీ వర్గాలకే కేటాయించాలని పార్టీని కోరారు. సర్వేలు చూపించి బీసీలకు అన్యాయం చేస్తే సహించబోమన్న ఆయన, పీసీసీ చెప్పినట్లుగా బీసీలకు 34 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 హామీలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.మరోవైపు సీట్ల కోటా విషయంలోనూ తగ్గేదే లేదని కాంగ్రెస్లోని బీసీ లీడర్లు అంటున్నారు. తాడోపేడో తేల్చుకునేందుకూ సోమవారం ఢిల్లీ వెళ్తున్నారు. హైకమాండ్కు లాయల్గా ఉంటూనే పోరాటం చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో లోక్సభ పరిధిలో రెండు సీట్లను ఇవ్వాల్సిందేనని కోరుతున్నారు. బీసీల ఓట్లు లేనిదే ఏ పార్టీ గెలిచే పరిస్థితి లేదని తేల్చి చెప్తున్నారు. బీసీలు ఎక్కువున్నప్పుడు బీసీ లీడర్లకు టికెట్లు ఇచ్చి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. కాంగ్రెస్ సహా ఏ పార్టీలోనూ బీసీలకు న్యాయం జరగడం లేదని అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. బీసీ ఓటర్లు అధికంగా ఉండి, గెలిచే అవకాశం ఉన్న నియోజకవర్గాలల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు మధుయాష్కీ. తెలంగాణలో మార్పు రావాలంటే బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు అవుతుందని, బహుజనుల పాత్ర ఏమిటి అని అడుగుతున్నామన్నారు. పీసీసీ చీఫ్ పని చేసిన వ్యక్తులు, సీఎల్పీ నేతలు గతంలో ఓడిపోయారని మధుయాస్కీ గుర్తు చేశారు. బీసీలకు సీట్ల కేటాయింపుపై సోనియా, రాహుల్‌ను కూడా కలుస్తామని మధుయాస్కీ తెలిపారు.

# టెంపోను ఢీకొట్టిన బస్సు.. ఐదుగురు దుర్మరణం




రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హిందౌన్ రోడ్డులో టెంపోను బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు దుర్మరణం చెందగా.. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మహువ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓవర్‌టెక్ చేసే సమయంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం. టెంపోను ఓవర్ టెక్ చేసే సమయంలో బస్సు ఢీకొట్టిందని సమాచారం. ఈ ఘటనలో ఐదుగురు బస్సు కిందపడి దుర్మరణం చెందారు. టెంపోలో ప్రయాణిస్తున్న ఆరుగు సైతం గాయపడ్డారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో జైపూర్‌కు తరలించారు. కరౌలిలోని కైలా దేవి ఆలయాన్ని సందర్శించి టెంపోలో మెహ్వాకు వెళ్తున్న సమయంలో వస్తుండగా మహ్వా-హిందౌన్ హైవేపై ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. యాత్రికులందరూ కరౌలీలోని హిందౌన్ సిటీ నుంచి మెహ్వాకు టెంపోలో తిరిగి వస్తుండగా రాజస్థాన్ లోక్ పరివాహన్ సేవా బస్సు ఆటో రిక్షాను ఢీకొట్టిందని, దీంతో టెంపో నుజ్జునుజ్జు అయ్యిందని పోలీసులు తెలిపారు.

# 11 రాష్ట్రాల్లో 9 వందేభారత్‌లు ప్రారంభం

10.40 గంటలకు పట్నా చేరుకోనుంది. చెన్నై సెంట్రల్- విజయవాడ వందేభారత్ రైలు ఉదయం 5.30 గంటలకు చెన్నైలో బయలుదేరుతుంది. విజయవాడకు రూ.12.10కి చేరుకుని, 3.20 గంటలకు తిరుగు ప్రయాణమవుతుంది. రాత్రి 10.00 గంటలకు చెన్నై చేరేలా షెడ్యూల్ రూపొందించారు. సికింద్రాబాద్-బెంగళూరు వందేభారత్ రైలు ఉదయం 5.30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.00 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. అక్కడ నుంచి మళ్లీ మధ్యాహ్నం 2.45 గంటలకు బయలుదేరి రాత్రి 11.15 గంటలకు కాచిగూడకు చేరుకోనుంది. ఒడిశాలోని రూర్కెల్-పూరీ, కేరళలో కాసర్‌గోడ్-తిరువనంతపురం, రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్-జైపూర్, గుజరాత్‌లోని జామ్‌నగర్-అహ్మదాబాద్, ఝార?ండ్ రాజధాని రాంచీ- హౌరా (బెంగాల్) మధ్య కొత్తగా వందేభారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. తొలి కాషాయ వర్ణం వందేభారత్ రైలును కాసర్‌గోడ్-తిరువనంతపురం మధ్య నడిచింది.కాచిగూడలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. కాగా, విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ వందే భారత్ రైళ్లకు ఆదరణ పెరుగుతోందని తెలిపారు. రైల్వేల ఆధునీకీకరణపై గత ప్రభుత్వాలు దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. 'పేద, మధ్య తరగతి ప్రజలకు అత్యంత అనుకూలమైన ప్రయాణం సాధనం రైళ్లు. 140 కోట్ల మంది భారతీయుల ఆశలకు అనుగుణంగా భారీ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం.. వందే భారత్ రైళ్లకు ఆదరణ గణనీయంగా పెరుగుతోంది. ఇప్పటికే 1.11 కోట్ల మంది ప్రయాణికులు వీటిలో ప్రయాణించారు. ప్రస్తుతం 25 వందే భారత్ రైళ్లు నడుస్తుండగా మరో తొమ్మిది కొత్తగా చేరాయి. దేశంలోని అన్ని ప్రాంతాలను అనుసంధానించే రోజు ఎంతో దూరంలో లేదు. సరికొత్త భారత్ విజయాలను చూసి ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. చంద్రయాన్-3 విజయవంతంతో సామాన్యుడి అంచనాలు కూడా పెరిగాయి. మహిళల సారథ్యంలో దేశంలో జరుగుతోన్న అభివృద్ధిని యావత్ ప్రపంచం ప్రశంసిస్తోంది ఈ క్రమంలోనే మహిళా రిజర్వేషన్లను తీసుకువచ్చాం. రైల్వేల ఆధునికీకరణపై గత ప్రభుత్వాలు దృష్టి సారించకపోవడం దురదృష్టకరం' అని ప్రధాని మోది వ్యాఖ్యానించారు.

# వచ్చేవారం నుంచి యువగళం కొనసాగింపు

భావిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుతో పాదయాత్ర నిలిచిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచే నారా లోకేష్ యువగళం పాదయాత్రను ప్రారంభించబోతున్నట్లు సమాచారం. అలాగే నారా లోకేష్ చంద్రబాబుపై అక్రమ కేసు విషయంలో ఢిల్లీలో ఉండి ఎప్పటికప్పుడు న్యాయ వాదులతో చర్చిస్తున్నారు. అటు లీగల్ ఫైట్ కొనసాగిస్తూనే.. ఇటు యువగళంతో మళ్లీ రోడ్డెక్కాలని నిర్ణయించుకున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్, జగన్ రాజకీయ కక్ష సాధింపు గురించి మరింత గా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు నాయకులంతా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చెయ్యాలని టెలీకాన్ఫరెన్సులో నేతలంతా నిర్ణయించుకున్నారు.

# 9 ఏళ్లుగా యువతకు అన్యాయం

అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది యువత సమయం, డబ్బు కోల్పోయారని సీఎం కేసీఆర్ దానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నరక కూపంగా మారిందని, కేసీఆర్ సర్కార్ తీరు వల్ల నిరుద్యోగులు ఇబ్బంది పడాల్సి వస్తోందని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. పరీక్షలు నిర్వహించలేదని స్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందని ఆయన ఘాటు విమర్శలు చేశారు. నిరుద్యోగులు అప్పులు చేసి కోచింగ్ తీసుకుంటున్నారని మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఉద్యోగాలను భర్తీ చేయకుండా సీఎం కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అక్టోబర్ 1న తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటిస్తారని కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేటలో సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ సంస్థకు ఆయన శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం పాలమూరు నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారన్నారు.

### వందే భారత్ ప్రారంభోత్సవంలో కిషన్ రెడ్డి

కాచిగూడ - యశ్వంతపుర మధ్య వందే భారత్ ట్రైన్‌ను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. కాచిగూడలో జరిగిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు ఇప్పటికే రెండు వందే భారత్ రైళ్లు వచ్చాయని ఇది మూడో ట్రైన్ అని తెలిపారు. కాచిగూడ నుంచి ప్రారంభమయ్యే ఈ రైలు మూడు రాష్ట్రాలను, 12 జిల్లాలను కలుపుతూ వెళ్తుందని చెప్పారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అక్టోబర్ 1 తేదీ ప్రధాని మోదీ తెలంగాణకు రాబోతున్నట్లు చెప్పారు. ఆరోజు కూడా అనేక రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

### తెలంగాణకు రూ.4,418 కోట్లు

మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత తొమ్మిదిన్నరేండ్లలో ఏటా 55 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణం చేపట్టినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ తక్కువగా ఉందని, ఈ విషయాన్ని మోదీ గుర్తించారని అందుకే అధిక రైల్వే ప్రాజెక్టులు తెలంగాణకు ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ ఏడాది రూ.4,418 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించారని తెలిపారు. తెలంగాణలో 31 వేల కోట్ల రూపాయల రైల్వే పనులు నిర్మాణంలో ఉన్నాయని ఆయన వెల్లడించారు. దాదాపు రూ.2300 కోట్లతో రాష్ట్రంలో అనేక రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. 21 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను ప్రధాని ఈ మధ్య వర్చువల్గా ప్రారంభించినట్లు తెలిపారు.

### ఎయిర్ పోర్ట్ తరహాలో సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి

సికింద్రాబాద్ స్టేషన్‌కు రూ.717 కోట్ల కేటాయించి ప్రధాని స్వయంగా శంకుస్థాపన చేసిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేస్తూ.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ ఎలా ఉంటుందో.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అలా ఉండబోతోందన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని, కాచిగూడ ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. చర్లపల్లిలో రూ.221 కోట్ల న్యూ టెర్మినల్ నిర్మాణం కాబోతోందని, కాజీపేటలో రైల్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఫస్ట్ ఫేజ్లో వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ మొదలవుతుందని. తర్వాత రైలుకు సంబంధించిన అన్ని ఉత్పత్తులు అక్కడ తయారవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.

# కాచిగూడ-యశ్వంత్‌పూర్ మధ్య వందే భారత్ రైలు..
# జెండా ఊపి ప్రారంభించిన కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ: ఇండియన్ రైల్వేస్‌లో అధునాతన సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొచ్చిన వందే భారత్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. ఇప్పటికే 25 వందే భారత్ రైళ్లు వివిధ రాష్ట్రాల్లో సేవలందిస్తుండగా తాజాగా మరో 9 రైళ్లు ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీటిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కొత్త రైళ్లలో కాచిగూడ-యశ్వంత్‌పూర్, విజయవాడ-చెన్నై రైళ్లు కూడా ఉన్నాయి. కాచిగూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. విజయవాడలో జరిగిన వందే భారత్ రైలు ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లోని పలు నగరాల మధ్య ఈ రైళ్లు సేవలందిస్తున్నాయి.

# గడ్చిరోలిలో మావోయిస్టుల కుట్ర భగ్నం..!
# భారీ మందుపాతర స్వాధీనం..!

మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో మావోయిస్టుల కుట్రను పోలీసులు భగ్నం చేశారు. అటవీ ప్రాంతంలో రహస్యంగా దాచి పెట్టిన మందుపాతరను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం మావోయిస్టుల వారోత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో భారీ దాడులకు ప్రణాళిక రూపొందించి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కురెడ సబ్ డివిజన్ పరిధిలోని పోమ్కే బెడ్‌గావ్ ప్రాంతంలో, బెడ్‌గావ్ ఘాట్ అటవీ ప్రాంతంలో పోలీసు పార్టీ స్పెషల్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో మందుపాతరను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున పోలీసు బలగాలకు నష్టం కలిగించే ఉద్దేశంతో మందుపాతరను పెట్టినట్లుగా అనుమానిస్తున్నారు. ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో డీఎస్ఎండీ పరికరంతో సెర్చ్ చేస్తున్న సమయంలో మందుపాతర బయటపడింది. ఆ తర్వాత అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఆపరేషన్స్) సమాచారం అందించగా.. బీడీడీఎస్ బృందాన్ని ఘటనా స్థలానికి రప్పించారు. తర్వాత మందుపాతరలో నాలుగు పౌచ్‌లను గుర్తించారు. వాటిని ఒకటిన్నర, రెండు అడుగుల లోతులో 11.8 కిలోల భారీ పేలుడు పదార్థాలు పాతిపెట్టారన్నారు. మరో వైపు మావోయిస్టులు అసాంఘిక లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసులు సూచించారు. హింసామార్గాన్ని ఇప్పటికైనా వీడాలని, లొంగిపోయి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని మావోయిస్టులకు సూచించారు.

# బీఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి రావాలని 'మొక్కుబడి యాత్రలు'



నల్లగొండ : సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని.. మంత్రి జగదీష్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య మూడో సారి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మూడు రోజుల 'మొక్కు బడి యాత్ర'ను చేపట్టారు. మొదటి రోజు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని, కొమరవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే సీఎం కేసీఆర్ సారథ్యంలో, పర్యవేక్షణలో యాదాద్రి దేవాలయాన్ని తిరుపతి దేవస్థానానికి దీటుగా సకల సౌకర్యాలతో అద్భుతంగా నిర్మించారన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి నాయత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యేగా మూడో సారి చిరుమర్తి లింగయ్య గెలుపును ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. దేవుడి అనుగ్రహం, ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి రాజు,పెద్ద నరసింహ, అనుమోజు వెంకటాచారి, శ్రీకాంత్, సత్యనారాయణ, బైరు మంగమ్మ, ఉమ, తండా శోభ, తదితరులు పాల్గొన్నారు.

## ఆమె ఇంట్లోనే మహిళపై సామూహిక అత్యాచారం..

### భర్తతో కలిసి ఆత్మహత్య చేసుకున్న బాధితురాలు




బస్తీ: తెలిసిన వాళ్లే కదా అని ఇంట్లోకి రానిస్తే ఆ ఇంటిని నిండా ముంచేశారు. భర్తకు పూటుగా మద్యం తాగించి, భార్యపై అత్యాచారం చేశారు. అవమానం భరించలేక ఆ భర్త, భార్యలు ఆత్మహత్య చేసుకునేందుకు కారణమయ్యారు. వారి ముగ్గురు పిల్లలను అనాథలను చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బస్తీ జిల్లాలో ఇటీవల ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. బస్తీ జిల్లాలోని బాధితుల ఇంటికి శుక్రవారం రాత్రి వారికి తెలిసిన ఇద్దరు వ్యక్తులు వచ్చారు. వస్తూనే మద్యం తీసుకొచ్చిన నిందితులు బాధితురాలి భర్తకు బాగా తాగించారు. అతను మద్యం మత్తులోకి జారుకున్న తర్వాత ఇద్దరూ కలిసి అతడి భార్యపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. విషయం బయటికి చెబితే భర్తను చంపేస్తామని బెదిరించారు.దాంతో భర్త మద్యం మత్తు నుంచి తేరుకున్న తర్వాత బాధితురాలు అతడికి విషయం చెప్పింది. ఆ తర్వాత అవమానం భరించలేక వీడియో రికార్డు చేసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీడియోలో నిందితుల పేర్లను వెల్లడించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా, ఆత్మహత్య చేసుకున్న దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిలో 8 ఏళ్ల, 6 ఏళ్ల వయసున్న ఇద్దరు కొడుకులతోపాటు ఏడాది వయసున్న ఒక కుమార్తె ఉన్నది. తల్లిదండ్రి ఇద్దరూ మరణించడంతో ఇప్పుడు ఆ ముగ్గురూ అనాథలుగా మిగిలిపోయారు.

# ప్రియుడితో భార్యకు పెళ్లి చేసిన భర్త..
# బాలివుడ్ సినిమాను తలపించిన ఘటన



లక్నో: ఒక వ్యక్తి తన భార్య ప్రియుడితో ఆమెకు పెళ్లి చేశాడు. (%ఝఆ స్త్రవ్ం షఆటవ ఝతీతీఆవస ˜శీ ప్త్రవతీ శ్రీశీజవతీ%) అంతేగాక అతడి బైక్ ఎక్కించి వారికి వీడ్కోలు పలికాడు. బ్లాక్‌బస్టర్ బాలివుడ్ మూవీ 'హమ్ దిల్ దే చుకే సనమ్'ను తలపించేలా ఉన్నప్పటికీ ఇందులో ఒక ట్విస్ట్ ఉంది. ప్రియుడి వైపే భార్య మొగ్గు చూపడంతో చివరకు వారిద్దరికీ పెళ్లి చేయాలని భర్త నిర్ణయించాడు. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఏడాది కిందట ఒక జంటకు పెళ్లి జరిగింది. అయితే తన భార్య, ఆమె ప్రియుడు రెండేళ్లుగా ప్రేమించుకున్నట్లు భర్తకు తెలియదు.కాగా, బీహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చెందిన ఆకాష్ షా, పెళ్లైన తన ప్రియురాలిని మరువలేకపోయాడు. ఈ నేపథ్యంలో ఆమెను కలవాలని నిర్ణయించుకున్నాడు. బీహార్ నుంచి బైక్‌పై ప్రయాణించిన అతడు శుక్రవారం డియోరియాకు చేరుకున్నాడు. ఆ రాత్రి వేళ ప్రియురాలి అత్త వారింటికి వెళ్లి ఆమెను కలిశాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు ఆకాష్‌ను పట్టుకుని కొట్టారు. మరోవైపు తన భార్య, ఆకాష్ మధ్య ఉన్న ప్రేమ సంబంధం గురించి తెలుసుకున్న భర్త దీనిపై వివాదం చేయదలుచుకోలేదు. ప్రియుడితో కలిసి వెళ్తానని భార్య కూడా భర్తను బతిమాలింది. ఈ నేపథ్యంలో తన, భార్య కుటుంబంతో అతడు మాట్లాడాడు. వారి అనుమతితో భార్య, ఆమె ప్రియుడు ఆకాష్‌ను స్థానిక గుడికి తీసుకెళ్లాడు. అక్కడ వారిద్దరికీ పెళ్లి చేశాడు. అనంతరం ప్రియుడు వచ్చిన బైక్ ఎక్కించి ఆ జంటకు వీడ్కోలు పలికాడు.

# అమెరికాలో షట్‌డౌన్ విధిస్తే ఏం జరుగుతుంది..?



న్యూయార్క్: అగ్రరాజ్యం అమెరికాకు ఆర్థిక సంక్షోభం ముంచుకొస్తుంది. నూతన ఆర్థిక సంవత్సరం కోసం అమెరికన్ కాంగ్రెస్ నిధులను సమకూర్చకపోతే.. అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ విధించే అవకాశం ఉన్నది. అదే గనుక జరిగితే ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అమెరికన్ కాంగ్రెస్ నూతన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌కు ఇంకా ఆమోద ముద్ర వేయలేదు. బడ్జెట్‌కు ఆమోద ముద్ర పడితేనే అంతా సజావుగా సాగుతుంది. ఒకవేళ బడ్జెట్‌కు ఆమోదం లభించకపోతే అక్టోబర్ 1న షట్‌డౌన్ విధించాలని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నది. అదేగనక జరిగితే.. ఫెడరల్ ఏజెన్సీలకు సంబంధించిన అత్యవసరం కాని పనులన్నీ ఆగిపోతాయి.లక్షలాది మంది ఉద్యోగులను వేతనం లేకుండా సెలవుపై ఇళ్లకే పరిమితం చేయాల్సి వస్తుంది. అయితే, అత్యవసరాలైన మిలిటరీ ఆపరేషన్స్‌కుగానీ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కుగానీ, మెడికల్ కేర్‌కుగానీ, ఫెడరల్ న్యాయవ్యవస్థపైగానీ ఎలాంటి ప్రభావం ఉండదు. కాకపోతే దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ పార్కులు, మ్యూజియంలు మూతపడే అవకాశం ఉంది.

# అలా చేయడానికి ఇంకా సిద్ధంగా లేను..

## అమృత అయ్యర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అందివచ్చిన అవకాశాన్ని ఒడిసిపట్టుకుంటేనే విజయం వరిస్తుంది. వర్ధమాన నటి అమృత అయ్యర్‌కు ఈ మాట నూటికి నూరుశాతం వర్తిస్తుంది. చిట్టి చిత్రాల నుంచి వెండితెరపైకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలతో బిజీ నటిగా అవతరించింది. తాజాగా ఓ ద్విభాషా చిత్రంలోనూ కథానాయికగా చాన్స్ కొట్టేసింది. చురుకు చూపులతో కుర్రకారు మతిపోగొట్టే ఆ కండ్లకు ఏ హావభావాన్ని అయినా ప్రకటించే శక్తి ఉందని చాటుకుంటున్న అమృత అయ్యర్ అంతరంగం ఇది.. నేను పుట్టింది చెన్నైలో. పెరిగిందంతా బెంగళూరులో. ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు అక్కడే సాగింది. డిగ్రీలో కామర్స్ నా మెయిన్ సబ్జెక్ట్. చదువు పూర్తి అయిపోయాక ఏడాదిపాటు ఓ కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం చేశాను.‘రెడ్’ సినిమా చేసేటప్పటికి.. నాకు తెలుగు అంతంత మాత్రమే వచ్చు! ఆ తర్వాత కష్టపడి బాగా నేర్చుకున్నా. ఇప్పుడు గలగలా మాట్లాడగలను. మాతృభాషే అనేంత స్పష్టంగా సంభాషిస్తున్నా. కాలేజీ రోజుల్లో తెలుగు, కన్నడ, తమిళ, హిందీ.. ఇలా భాషతో సంబంధం లేకుండా కాస్త మంచి సినిమా అనిపిస్తే చాలు చూసేదాన్ని.చిన్నప్పటి నుంచి గ్లామర్ ఫీల్డ్ అంటే ఆసక్తి ఎక్కువ. ఇంట్లోవాళ్లు, స్నేహితులు కూడా ప్రోత్సహించారు. సినిమా అంటే ప్రాణం. గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నప్పుడు ఆహార నియమాలు తప్పనిసరి. ఫిట్‌నెస్ కాపాడుకోవాలి. అలాగని జిమ్‌కు వెళ్లను. ఇంట్లోనే తేలికపాటి కసరత్తులు చేస్తాను. చిన్నప్పటి నుంచి బాస్కెట్‌బాల్ బాగా ఆడేదాన్ని. దాంతో నా ఫిట్‌నెస్ మెరుగ్గా ఉంది. 2012లో నా వెండితెర జర్నీ మొదలైంది. ‘పద్మవ్యూహం’ అనే మలయాళ సినిమాలో తొలి అవకాశం వచ్చింది. తర్వాత నాలుగైదు చిత్రాల్లో చిన్నాచితకా పాత్రలు పోషించాను. 2018లో ‘పదైవీరన్’తో కథానాయికగా పరిచయం అయ్యాను. అదే ఏడాది మరో రెండు అవకాశాలు వచ్చాయి. ఇక వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. 2021.. ఎప్పటికీ మర్చిపోలేని సంవత్సరం. ఆ ఏడాది నేను నటించిన ఐదు సినిమాలు విడుదల అయ్యాయి. తెలుగులో నా మొదటి చిత్రం ‘రెడ్’. రామ్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నా. ఇక ‘30 రోజుల్లో ప్రేమించడం ఎలా..?’ నన్ను తెలుగువారికి మరింత దగ్గర చేసింది. ‘నీలీ నీలీ ఆకాశం ఇద్దామనుకున్నా..’ పాట అప్పట్లో ఎంత వైరల్ అయిందో తెలిసిందే కదా! సినిమా హిట్ టాక్ తెచ్చుకోవడంతో నాకు మంచి గుర్తింపు లభించింది. ‘అర్జున ఫల్గుణ’లో గుర్తుండిపోయే పాత్ర పోషించాను. ‘హనుమాన్’ సిద్ధంగా ఉంది. తెలుగు, తమిళ భాషల్లో మరో చిత్రం షూటింగ్ దశలో ఉంది. త్వరలోనే మరిన్ని ప్రకటనలు ఉంటాయి. ఈ తరహా పాత్రలే చేయాలని గిరి గీసుకోలేదు. కథ, పాత్ర నచ్చితే ఓకే చెబుతాను. ఇప్పటి వరకు నేను పోషించిన పాత్రల్లో సంప్రదాయమైనవే ఎక్కువ. నేనేంటో నిరూపించుకునే అవకాశం ఇంకా రాలేదు అనుకుంటున్నా. చాలెంజింగ్ పాత్రలు పోషిస్తేనే నటిగా సంతృప్తి కలుగుతుంది. గ్లామర్ రోల్స్ కు ఇప్పటికైతే సిద్ధంగా లేను.

# కరీంనగర్‌లో కల్ట్ జాతర

## - స్కంద మూవీ మాస్ అప్‌డేట్..!




నాలుగు రోజుల్లో రిలీజ్ కాబోతున్న స్కంద సినిమాపై జనాల్లో మాములు అంచనాలు లేవు. బోయపాటి వైలెన్స్ ఈ సారి ఊహించిన దానికంటే అరివీర భయంకరంగా ఉండబోతుందని గ్లింప్స్, ట్రైలర్‌లు గట్రా ఆల్రెడీ క్లారిటీ ఇచ్చేశాయి. ఇక బీ, సీ సెంటర్లకు వచ్చే ప్రేక్షకుడు ఏమేమి కోరుకుంటాడో అవన్నీ ఈ సినిమాలో పుష్కలంగా ఉండబోతున్నట్లు కూడా చెప్పేశాయి. ముందుగా వినాయక చవితి వీక్ అనుకున్నా.. పలుకారణాల వల్ల రెండు వారాలు అంటే సెప్టెంబర్ 28కు సినిమాను పోస్ట్ పోన్ చేశారు. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లు, ప్రమోషన్‌లు చేస్తూ సినిమాపై సినిమాపై మంచి ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేస్తున్నారు. కాగా తాజాగా చిత్రబృందం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను ప్రకటించింది. సోమవారం రోజు కరీంనగర్‌లోని వీ కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం 6గంటల నుంచి ఈ సినిమా ఈవెంట్‌ను జరుపుకున్నట్లు వెల్లడించారు. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో రామ్‌కు జోడీగా శ్రీలీల నటించింది. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన అన్ని పాటలు చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఈ సినిమాకు ఇప్పటికే ఓ రేంజ్‌లో బిజినెస్ జరిగిందని తెలుస్తుంది. స్టార్ సంస్థ సౌత్‌లోని అన్ని భాషల నాన్-థియేట్రికల్ హక్కులు దాదాపు రూ.50 కోట్లకు కొనుక్కుందని టాక్.

## వైఎస్ జగన్‌ను అచ్చం దింపేశాడుగా..
## యాత్ర-2 షూటింగ్ నుంచి జీవా సీన్ లీక్..!



నాలుగేళ్ల కిందట వచ్చిన యాత్ర ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి బయోపిక్‌గా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర కోట్లు కొల్లగొట్టింది. వైఎస్ఆర్ పాత్రలో మలయాళ నటుడు మమ్ముట్టి జీవించేశాడు. ఇక అప్పట్లోనే ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని మేకర్స్ ప్రకటించారు. కాగా ఆ మధ్య ఈ సినిమా సీక్వెల్‌ను ఓ పోస్టర్‌తో అనౌన్స్‌చేశారు. నేనెవరో ఈ ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ ఒక్కటి గుర్తు పెట్టుకోండి. నేను వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కొడుకుని అంటూ ఓ డైలాగ్‌ను యాడ్ చేసి పోస్టర్‌ను వదిలారు. దీనికి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. %ఆ తర్వాత వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో వైఎస్ఆర్ చెప్పిన మాటలతో వీడియో స్టార్ట్ అయింది. చివర్లో నేను విన్నాను.. నేను ఉన్నాను అనే డైలాగ్‌తో మోషన్ పోస్టర్‌ను కంప్లీట్ చేశారు. విజువల్స్ మాత్రం వేరే లెవల్లో అనిపించాయి. ఈ సినిమాను ఎలక్షన్స్ కంటే ముందే రిలీజ్ చేయాలని విధంగా ప్లాన్ చేస్తూ అదే స్పీడ్‌తో షూటింగ్‌ను శరవేగంగా జరుపుతున్నారు. కాగా తాజాగా జీవా.. జగన్ క్యారెక్టర్‌లో యాక్టింగ్ చేస్తున్నట్లు వీడియో లీకైంది. జీవా అచ్చం జగన్‌ను దింపేశాడు. జగన్‌లానే దండాలు పెట్టడం. మైక్ పట్టుకోవడం వంటివి వీడియోలో కనిపించాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది. మహి వీ రాఘవ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను యూవీ సెల్యూలాయిడ్ సంస్థ నిర్మిస్తుంది. ఇక మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించబోతున్నట్లు సమాచారం.

## విజయ్ దేవరకొండ సినిమా నుంచి
# తప్పుకున్న శ్రీలీల..



మొన్నటి వరకు టాలీవుడ్ లో బిజీయెస్ట్ హీరోయిన్ అంటే పూజానో, రష్మికనో అని అని చెప్పేవారు. కానీ ప్రస్తుతం శ్రీలీల పేరే వినబడుతుంది. నటనతో పాటు డ్యాన్స్ లు కూడా అదరగొట్టడంతో యూత్ లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకుంది. తెలుగువారు సైతం శ్రీలీల జపమే చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల చేతిలో దాదాపు అరడజనుకు పైగానే సినిమాలున్నాయి. అవి కూడా అశా మాశీ ప్రాజెక్ట్ లు కావు. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు వంటి స్టార్లకు జోడీగా నటిస్తుంది. అంతేకాకుండా శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో యమ బిజీగా గడుపుతుంది. ఏ రోజు ఏ సినిమా సెట్ లో సందడి చేస్తుందో ఎవరు ఊహించలేకపోతున్నారు.పెళ్లి సంద%ఞ% సినిమా అంతో ఇంతో హిట్ అవ్వడానికి ముఖ్య కారణం శ్రీలీలే అనడంలో సందేహమే లేదు. ఇక గతేడాది చివర్లో వచ్చిన ధమాకా బ్లాక్ బస్టర్ అవడంలో ముఖ్య పాత్ర పోషించింది కూడా శ్రీలీలనే. ఇది సినీ విశ్లేషకులు సైతం అన్న మాటలే. నిజానికి రవితేజ ఎనర్జీని మ్యాచ్ చేయడం ఎవరితరం కాదని చాలా మంది ఇండస్ట్రీలో అంటుంటారు. అలాంటింది కొన్ని సీన్లలో రవితేజనే డామినేట్ చేసింది అంటే మాములు విషయం కాదు. కాగా ఈ సినిమా తర్వాత శ్రీలీలకు తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. కాగా ఈ సినిమా తెచ్చిపెట్టిన సక్సెస్‌తో శ్రీలీల గుమ్మ వద్దకే బోలెడు ఆఫర్స్ వచ్చి పడ్డాయి.శ్రీలీల సైతం దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సూత్రాన్ని ఫాలో అవుతూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ఓకే చేసింది. అయితే ఒకేసారి అన్ని సినిమాలు సెట్స్‌పైకి తీసుకెళ్లడంతో డేట్స్ అడ్జెస్ట్ చేయడం చాలా కష్టమైపోతుందట.

ఈ క్రమంలో విజయ్ దేవరకొండ-గౌతమ్ తిన్ననూరి కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా నుంచి ఈ బ్యూటీ తప్పుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. దీనిపై క్లారిటీ రావలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి. ఇక ప్రస్తుతం ఈ బ్యూటీ గుంటూరు కారంతో పాటు ఉస్తాద్ భగత్‌సింగ్, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, ఆది కేశవ వంటి సినిమాలను లైన్‌లో పెట్టింది. వీటితో పాటుగా కన్నడలోనూ రెండు సినిమాలు చేస్తుంది.

# అసలు ట్విస్ట్‌ను ముందే చెప్పేశారేంటి..

## ఇప్పుడు చంద్రముఖి అలా వస్తుందా?



ట్రెండ్ సెట్టర్ చంద్రముఖి సినిమా గురించి ఇప్పుడు మాట్లాడుకున్న ఒక వైబ్‌లోకి వెళ్లిపోతుంటాం. అంతలా వెన్నులో వణుకు పుట్టించిన సినిమాకు సీక్వెల్ వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే చంద్రముఖి సీక్వెల్ మాత్రం జనాల్లో హైప్ క్రియేట్ చేయడంలో విఫలం అయింది. ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచి మొన్న రిలీజైన ట్రైలర్ వరకు ప్రతిది ట్రోలర్ రాయుళ్ల కోసమే అన్న విధంగా మారిపోయింది. అయితే రీసెంట్‌గా రిలీజైన సెకండ్ ట్రైలర్ మాత్రం జనాల్లో కాస్త అంచనాలు క్రియేట్ చేసింది. అయితే స్కంద, పెదకాపు సినిమాలు పోటీలను తట్టుకోవాలంటే ఆ హైప్ చాలదు. మిగిలున్న నాలుగు రోజుల్లోనే వీలైనన్ని ప్రమోషన్‌లు చేసి జనాల్లోకి తీసుకెళ్లాలి.ఇక ఆదివారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరగబోతుంది. కాగా శనివారం చిత్రయూనిట్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన పలు విషయాలను మేకర్స్ పంచుకున్నారు. అయితే తొలిపార్టులో జ్యోతికను చంద్రముఖి ఆత్మ ఆవహించగా.. సెకండ్ పార్ట్‌లో స్వయంగా చంద్రముఖి రానుందని చెప్పేశారు. దాంతో అసలు ట్విస్ట్ ముందే రివీలైపోయింది. ఇక కనిపించని దెయ్యంగానే వెన్నులో వణుకు పుట్టిస్తే.. ఇప్పుడేకంగా చంద్రముఖే వస్తే ఇంకా ఏ రేంజ్‌లో భయపెడుతుందో అనే పరిణామాల నేపథ్యంలో కథ కొనసాగుతుంది.లారెన్స్ హీరోగా నటించిన ఈ సినిమాకు వాసు.పి దర్శకుడు. కాగా గతంలోనే నాగవల్లి అంటూ వెంకీతో చంద్రముఖి సీక్వెల్ అదేనని విడుదల చేయగా.. అది పెద్దగా ఆడలేదు. ఇక ఇప్పుడు ఇదే అసలైన సీక్వెల్ అంటే చంద్రముఖి-2తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇప్పటివరకైతే ఆహా ఓహో అన్న రేంజ్‌లో అంచనాలేవు కానీ.. హారర్ జోనర్ కాబట్టి జనాలకు కాస్త కనెక్ట్ అయినా బంపర్ హిట్టవడం పక్కా. ఇక ఈ సీక్వెల్ సినిమా సెప్టెంబర్ 28న పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతుంది.

# సరిహద్దులు దాటుతున్న తెల్లరాయి సంపద

- ప్రభుత్వ భూములనూ వదలని అక్రమార్కులు
- ఎల్లలు దాటుతున్న వైట్ క్వార్ట్జ్
- నిద్రపోతున్న అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** అరుదైన సంపద అక్రమార్కుల పరమవుతోంది. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో వాటిని తరలించుకుపోతున్నారు. గూడూరు డివిజన్ ప్రాంతంలో ఎంతో అరుదైన తెల్లరాయి, వనరులున్నాయి. అధికారులు నిఘా లేకపోవడంతో పగలు రాత్రి వేళల్లో ఇవి సరిహద్దులు దాటుతున్నాయి. అధికారులు మామూళ్లకు తొలగి ఈ దందాకు



అడ్డుకట్ట పడడం లేదు అని ఆరోపణలు ఉన్నాయి . గూడూరు రూరల్ పరిధిలోతెల్లరాయి విస్తారంగా దొరుకుతోంది. ఇతర రాష్ట్రాల్లో ఈ రాయి ధర టన్ను రూ.లక్షల్లో పలుకుతోంది. దీంతో ఇప్పటికే రూ. కోట్ల విలువైన రాయిని తవ్వేసి తరలించారు.గూడూరు, గూడూరు రూరల్ పరిధిలోని తెల్లరాయి దొంగలు రెచ్చిపోతున్నారు.అటవీ, ప్రభుత్వ భూములను సైతం వదలకుండా ఎక్స్‌కవేటర్, జెసిపి లతో అక్రమంగా తవ్వకాలు చేసి లక్షలు ఆర్జిస్తున్నారు. గూడూరు రూరల్ పరిధిలోని అనేక గ్రామాల్లో అక్రమార్కులు తెల్లరాయి తవ్వకాలపై నిర్విఘ్నంగా సాగిస్తున్నారు. వారికి అధికారుల అండదండలు ఉండటంతో అటవీశాఖ, రెవెన్యూ, మైనింగ్,అధికారులు కన్నెత్తి చూడడం లేదు. దీంతో వైట్‌క్వార్జ్ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. తెల్ల ఖనిజాన్ని లారీల్లో, ఇతర వాహనాల్లో ఎల్లలు దాటిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక పెద్దఎత్తున మామూళ్లు అందడమే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- విదేశాల్లో డిమాండ్**

గూడూరు డివిజన్ పరిధిలోని అయ్యవారిపాలెం, చెమిర్తి, కాంద్ర, కందలి, కొండగుంట పరిధిలోని ప్రభుత్వ అటవీ ప్రాంతాల్లో ఉన్న తెల్లరాయి నిక్షేపాలను దొంగలు విచ్చలవిడిగా తవ్వేస్తున్నారు. అక్రమ తవ్వకాలు, రవాణాలో ఆరితేరిన అక్రమార్కులు. అధికారుల,నేతల పరిచయాలతో రెచ్చిపోతున్నారు. గూడూరు రూరల్ పరిధిలోని ఆయా గ్రామాల పరిధిలోని అడవిలో తెల్లరాయి నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాలపై కన్నేసిన అక్రమార్కులు పగలురాత్రి అనే తేడా లేకుండా జెసిపి లతో, భారీ యంత్రాలతో విచ్చలవిడిగా ఖనిజాన్ని తవ్వితీస్తున్నారు. ఈ ప్రాంతాల్లో



లభ్యమవుతున్న తెల్లరాయి నాణ్యతలో నెంబర్‌వన్‌గా ఉండటంతో విదేశాల్లో రాష్ట్రాల్లో డిమాండ్‌తోపాటు మంచి ధర పలుకుతోంది. ఈ రాయి పొడి వివిధ వస్తువుల తయారీకి ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో కొండగుంట,అయ్యవారిపాలెం, చెమిర్తి, కాంద్ర, కందలి, గ్రామాల్లో అధికారుల, నాయకులు అండదండలు కలిగిన అక్రమార్కులు అడవుల్లో, ప్రభుత్వ పొలాల్లో అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్నారు.

**- ప్రభుత్వ ఆదాయానికి గండి**

తెల్లరాయి తీసుకోవాలంటే ముందుగా రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత తహసీల్దార్ ద్వారా ఎన్‌వోసీ తీసుకోవాలి. మైనింగ్ ,రెవెన్యూ, విజిలెన్స్, అధికారుల నుంచి అనుమతి లభించాక పనులు చేపట్టాలి. భూమి నుంచి వెలికి తీసిన రాయికి టన్నేజీ ప్రకారం విలుకట్టి ప్రభుత్వానికి రుసుంచెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా ఇక్కడ తెల్లరాయిని తవ్వుతున్నారు. అక్రమంగా తరలిస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండికొడుతున్నారు.

**- జోరుగా అక్రమ తవ్వకాలు**

అయ్యవారిపాలెం, చెమిర్తి, కాంద్ర, కందలి, ప్రభుత్వ,అటవీ భూముల్లో యంత్రాల ద్వారా బావి ఆకారంలో గోతులు తీసి అందులో నుంచి రాయిని వెలికి తీస్తున్నారు. అనంతరం రోజువారీ కూలీల ద్వారా అవసరమైన మేరకు రాయిని సైజులుగా కొట్టిస్తున్నారు. దాన్ని గుట్టుచప్పుడు కాకుండా లారీలకు లోడ్ చేయించి చెన్నైకి తరలిస్తున్నారు. అక్కడి వ్యాపారులు వాటిని ఇతర రాష్ట్రాలకుఎగుమతి చేస్తున్నట్లు సమాచారం. అధికారులు స్పందించి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాలని తెల్లరాయి తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.- చర్యలు తీసుకుంటాం- మైనింగ్ శాఖ ఏడి.రంగ కుమార్‌ఫోన్లో మైనింగ్ ఏడి.రంగ కుమార్ ను వివరణ కోరగా గూడూరు రూరల్ పరిధిలోని జరుగుతున్న తెల్లరాయిఅక్రమా తవ్వకాలపై దాడులు చేస్తాం. నిబంధనలను విరుద్ధంగా తరలించే వారిపై చర్యలు తీసుకుంటా.వాటిపై నిఘా ఉంచామని అక్రమంగా తెల్లరాయి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జరిమానా విధిస్తామని ఆయన తెలిపారు.

# హిందూ కెనడియన్లు భయపడుతున్నారు

- సొంత ప్రభుత్వంపై ప్రధాని ట్రూడో పార్టీకి చెందిన ఎంపీ
- హిందూ సమాజం అప్రమత్తంగా ఉండాలన్న ఎంపీ చంద్ర ఆర్య
- ఖలిస్థాన్ హింస, ఇందిరా గాంధీ హత్య, గుర్‌పత్వంత్ సింగ్ హెచ్చరికలు
- ఈ మూడింటిని ఉదహరించిన ట్రూడో సొంత పార్టీ ఎంపీ




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాదులపట్ల ప్రభుత్వం చర్యలు నిష్క్రియాత్మకంగా ఉండటం, అదే సమయంలో ఉగ్రవాద మూకల బెదిరింపుల వల్ల హిందూ కెనడియన్లు భయానికి గురవుతున్నారని అధికార లిబరల్ పార్టీ ఎంపీ చంద్ర ఆర్య ఆందోళన వ్యక్తం చేశారు. చంద్ర ఆర్య... కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో లిబరల్ పార్టీకి చెందిన ఎంపీ కావడం గమనార్హం. హిందూ కెనడియన్లు పదేపదే హెచ్చరికలు ఎదుర్కొంటున్నారన్నారు. హిందూ సమాజం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల సమయంలో కెనడాలోని హిందువులు భారత్‌కు తిరిగి వెళ్లాలని గుర్‌పత్వంత్ సింగ్ పన్నుతో పాటు పలువురు వేర్పాటువాద తీవ్రవాదులు హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఎంపీ చంద్ర ఆర్య ఈ వ్యాఖ్యలు చేశారు.ఆయన సీబీసీ న్యూస్‌తో మాట్లాడుతూ... ప్రధాని (ట్రూడో) ప్రకటన తర్వాత ఏం జరుగుతుందోనని కెనడాలోని హిందువులు భయపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మూడు కారణాలను చెప్పారు.

ఖలిస్థాన్ హింస, చరిత్ర అంతా రక్తపాతమేనని, వీరి కారణంగా పదివేల మంది హిందువులు, సిక్కులు మరణించారన్నారు. 38 ఏళ్ల క్రితం కెనడా నుంచి ఇండియా వెళ్తున్న ఎయిరిండియా విమానంపై బాంబు దాడి, 9/11కు ముందు జరిగిన అతిపెద్ద విమానయాన ఉగ్రదాడి అని తెలిపారు. కెనడాలోని కొన్ని ప్రాంతాల్లో ఎయిరిండియాపై దాడి చేసిన ఉగ్రవాదులను ఆరాదించడం వాస్తవమే అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీని హత్య చేసిన విధానాన్ని కెనడాలో ఓ ర్యాలీలో శకటంపై ప్రదర్శించారని, ఇది ఖండించదగ్గ అంశమన్నారు. ప్రధానిగా ఉన్న వ్యక్తి హత్యను, అందుకు సంబరాలు చేసుకోవడాన్ని ఏ దేశం అనుమతిస్తుందో చెప్పాలన్నారు. మరో విషయం ఏమంటే గుర్‌పత్వంత్ సింగ్ వంటి వారు హిందూ కెనడియన్లను కెనడా వదిలి వెళ్లిపోవాలని హెచ్చరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి చాలామంది సిక్కులు, కెనడియన్లు ఖలిస్థాన్ ఉద్యమానికి మద్దతివ్వడం లేదన్నారు.

# కుప్పకూలిన బతుకులు

## - స్లాబ్ కూలి ఇద్దరు కార్మికులు దుర్మరణం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బతుకు దెరువు కోసం పొట్ట చేతపొట్టుకుని ఎక్కడో పరాయి రాష్ట్రాల నుంచి వచ్చారు. ఓ భవన నిర్మాణ కాంట్రాక్టర్ వద్ద పనికి కుదిరారు. చక్కగా పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటుండగా విధి వెక్కిరించింది. ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండగా స్లాబ్ కూలి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ హృదయ విదారక ఘటన పహాడీ షరీఫ్‌లో జరిగింది. స్థానికుల సమాచారం మేరకు పహాడీ షరీఫ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. మామిడిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం స్లాబ్ కూలి ఇద్దరు కార్మికులు మృత్యువాత పడ్డారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. భవనంపై రెండో అంతస్తు నిర్మిస్తుండగా స్లాబ్ ఒక్క సారిగా కుప్పలకూలి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బిహార్‌కు చెందిన జగదీశ్ (49), యూపీ వాసి తిలక్ సింగ్ (33) అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పహాడి షరీఫ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం గురించి మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే తమ వారి ప్రాణాలు తీసిందని మృతుల బంధువులు ఆరోపించారు. ఘటనతో ప్రాంతం విషాదం అలముకుంది.

### కూకట్ పల్లిలో ఇదే తరహా ప్రమాదం

హైదరాబాద్ కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలోని అడ్డగుట్టలో ఇదే నెల మొదటి వారంలో ఇదే తరహా ప్రమాదం జరిగింది. భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు గోడకూలి ముగ్గురు మృతి చెందారు. గోడకూలి పరంజిపై పడటంతో అక్కడే పనిచేస్తున్న సంతు (23), సోనియా (23) ఘటనాస్థలంలోనే మృతి చెందారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు తీవ్రంగా.. మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సానియా (23) మృతి చెందాడు. వీరంతా రెండు నెలల క్రితం ఒడిశా నుంచి నగరానికి వచ్చి పనులు చేసుకుంటున్నారు.

### మై హెూం సంస్థలో ప్రమాదం, ఐదుగురు దుర్మరణం

సూర్యాపేట జిల్లా మేళ్ల చెరువులోని మై హెూం గ్రూపునకు చెందిన సిమెంట్ ఫ్యాక్టరీలో గత జులై నెలలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. మృతులంతా ఉత్తర్ ప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు చెందినవారు. కర్మాగారంలోని యూనిట్-4 ప్లాంట్ వద్ద ప్రమాదం జరిగినట్లుగా సమాచారం. 500 అడుగుల ఎత్తులో కాంక్రీట్ వర్క్ చేస్తుండగా లిఫ్ట్ కూలి కాంట్రాక్ట్ కార్మికులు కిందపడి ఐదుగురు కూలీలు దుర్మరణం చెందారు.

### జనవరిలో స్లాబ్ కూలి ఇద్దరు మృత్యువాత

కూకట్‌పల్లిలో గత జనవరిలో ఓ భవనం నాలుగో అంతస్తు స్లాబ్ నిర్మాణం కుప్పకూలి ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. మూడు అంతస్తుల భవనంపై కొత్తగా వేసిన నాలుగో అంతస్తు స్లాబ్ కూలి అక్కడ పని చేస్తున్న కూలీలు ఉత్తరప్రదేశ్‌కు చెందిన దయాశంకర్ (25), ఆనంద్ (23) అక్కడికక్కడే మృతి చెందారు. స్లాబ్ కూలిన సమయంలో అక్కడే ఉన్న భవన యజమాని లక్ష్మణ్‌రావుకు తలపై గాయం కావటంతో వెంటనే ఆయనను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# కండిషన్స్ అప్లై.. అలా అయితేనే వస్తా

- కాంగ్రెస్ పార్టీలో చేరికపై మైనంపల్లి మెలిక
- మూడు కండీషన్లకు ఓకే అంటేనే జాయినింగ్
- కాంగ్రెస్ నిర్ణయంపై ఉత్కంఠ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి మ్నొదలైంది. అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్, బీజేపీ కూడా అభ్యర్థులను ప్రకటించే పనిలో నిమగ్నమయ్యాయి. త్వరలోనే ఆ రెండు పార్టీల నుంచి కూడా అభ్యర్థులను ఫైనల్ చేయనున్నారు. ఇదిలా ఉండగా.. బీఆర్ఎస్ పార్టీలో టికెట్ ఆశించి భగంపడ్డవారు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడికి మెదక్ టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ అదిష్టానంపై పట్టుబట్టారు. అయినా అధిష్టానం నుంచి ఎలాంటి స్పందన రాకపోవటంతో ఆయన బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే హస్తం నేతలతో సంప్రదింపులు జరిపారని.. నేడో రేపో ఆయన హస్తం గూటికి చేరటం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. అయితే మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరాలంటే మూడు కండీషన్లు పెట్టినట్లు తెలుస్తోంది. ఆ మూడు కండీషన్లకు ఓకే చెబితేనే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ఆయన మెలిక పెట్టినట్లు సమాచారం. తన సిట్టింగ్ స్థానామైన మల్కాజిగిరితో పాటు మరో అసెంబ్లీ సీట్లు తమ వారికి కేటాయించాలని కోరినట్లు సమాచారం. మల్కాజిగిరి నుంచి తనకు మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి తన కుమారుడు రోహిత్?కు, మేడ్చల్ నియోజవర్గం నుంచి నక్కా ప్రభాకర్ గౌడ్‌కు టికెట్లు కేటాయించాలని కాంగ్రెస్ నేతలను మైనంపల్లి కోరినట్లు తెలిసింది.కాంగ్రెస్ మాత్రం మైనంపల్లికి కుత్బుల్లాపూర్, రోహిత్‌కి మెదక్ నుంచి సీటు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మేడ్చల్ టికెట్‌పై కాంగ్రెస్ సైలెంట్‌గా ఉందని.. ఎలాంటి హామీ ఇవ్వలేదని ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. కాంగ్రెస్ ఆఫర్‌ను మైనంపల్లి తిరస్కరించినట్లు సమాచారం. తన సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరి నుంచే పోటీకి దిగుతానని.. కుత్బుల్లాపూర్ నుంచి పోటీ చేయబోనని తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో వెల్లడించారు. తాను కుత్బుల్లాపూర్ నుంచి బరిలోకి దిగుతున్నాననేది అబద్ధపు ప్రచారమని కొట్టి పడేశారు. అయితే మైనంపల్లి పెట్టిన మూడు కండీషన్లపై కాంగ్రెస్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ప్రస్తుతం ఆసక్తిగా మారింది. ఆయన కోరినట్లు మూడు స్థానాలను కేటాయిస్తుందా? లేక ఆయనకు సర్ధిచెప్పి పార్టీలోకి చేర్చుకుంటుందా ? వేచి చూడాల్సిందే.

# శ్రీవారి బస్సును ఎత్తుకెళ్లిన దొంగ

**తిరుమల**(ప్రశ్న న్యూస్) : తిరుమల శ్రీవారి సన్నిధికి వచ్చే భక్తుల కోసం టీటీడీ ధర్మరథా (బస్సు) లను నడుపుతున్న విషయం తెలిసిందే. కొండపై భక్తులను అటూఇటూ చేరవేసే ఈ ఎలక్ట్రిక్ బస్సులలో ఒకదాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున డిపోలో పార్క్ చేసిన బస్సును గప్ చిప్ గా తీసుకెళ్లాడో దొంగ.. కొండమీద తిరగాల్సిన బస్సు తిరుపతికి వెళుతున్నా అలిపిరి గేటు వద్ద సెక్యూరిటీ పట్టించుకోలేదు. దీంతో ఆ దొంగ దర్జాగా బస్సును నడుపుకుంటూ వెళ్లాడు. ఎలక్ట్రిక్ బస్సు కావడంతో బ్యాటరీ చార్జింగ్ అయిపోగానే బస్సు ఆగిపోయింది. ఇక చేసేదేంలేక బస్సును అక్కడే వదిలేసి వెళ్లిపోయాడా దొంగ.. డిపోలో ఉండాల్సిన బస్సు మాయం కావడంతో కొండపై అన్నిచోట్లా గాలించిన అధికారులు చివరకు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు జీపీఎస్ సాయంతో బస్సును ట్రాక్ చేయగా.. తిరుపతి జిల్లా నాయుడుపేట వద్ద ఉన్నట్లు తేలింది. దీంతో బస్సును స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. బస్సును ఎత్తుకెళ్లిన దొంగను గుర్తించేందుకు పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఓవైపు కొండపై శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా బస్సు చోరీ విషయం బయటపడడంతో భక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా, చోరీకి గురైన బస్సు విలువ రూ.2 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హయాంలో కొండపై తిప్పేందుకు ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేశారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో రూ.2 కోట్ల విలువైన ఈ బస్సు రూ.40 లక్షలకు కొనుగోలు చేసినట్లు సమాచారం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588